



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 153 | ది.18-9-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 153 | Date : 18-9-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


# ఎన్డీయే ఐక్యతే దేశానికి బలం

- మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి అన్ స్టాపబుల్
- వి. కే.ఎస్.. ఇదే భారత్ అభివృద్ధి మంత్రం
- అయోధ్య రామమందిర నిర్మాణ కలను మోదీ నిజం చేశారు
- దేశంలో నదుల అనుసంధానం ప్రధాని మోదీతోనే సాధ్యం
- వామపక్ష తీవ్రవాదాన్ని అంతమొందించారు... ఆపరేషన్ సింధూర్ తో భారత్ సత్తా చాటారు
- వారణాసి-వాద్నగర్ సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి ప్రసంగానికి రక్షణ మంత్రి ఫిదా... వెరీ వెల్ అంటూ ప్రశంసలు
- సీఎం చంద్రబాబు ప్రసంగంతో చప్పట్లతో మార్మోగిన వారణాసిలోని రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్
- శ్రీ కాశీ విశ్వనాధుని ఆలయంలో కేంద్ర మంత్రులు, యూపీ సీఎంతో కలిసి ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు





**వారణాసి,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** "రైట్ టైమ్.. రైట్ లీడర్ నరేంద్ర మోదీ. దేశాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాదు.. దేశ ప్రయోజనాల కోసం ప్రధాని నరేంద్ర మోదీకి అండగా నిలవాలి. ఎన్డీఏ ఐక్యతే దేశానికి బలం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల పాలనా ప్రస్థానాన్ని, ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని వారణాసిలో నిర్వహించిన వారణాసి-వాద్నగర్ సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాశీ-వాద్నగర్ సేవా యాత్రలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతిని, సంక్షేమం నుంచి సాంకేతికత వరకు చోటుచేసుకున్న మార్పులను ఆయన వివరించారు. అలాగే మోదీ నాయకత్వంలో దేశం ఏ విధంగా అభివృద్ధి చెందుతోందనే విషయాన్ని చెప్పారు. ఇక ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నటికీ మరువలేమని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."కాశీ క్షేత్రం ప్రధాని నరేంద్ర మోదీ కర్మ భూమి. కాశీ పుణ్యక్షేత్రం నుంచి నరేంద్ర మోదీ మూడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఇక్కడి ప్రజలు వారణాసికి నేతను ఎన్నుకోవడమే కాదు... దేశానికి ఓ లీడర్‌ను అందించారు. ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరుస్తున్నారు. ఎఖా అనేది అభివృద్ధి మంత్రం... ఈ మంత్రంతో దేశం అభివృద్ధి చెందుతోంది. ఎ అంటే వాద్నగర్, ఖ అంటే కాశీ, గా అంటే సెప్టెంబర్. ప్రజలకు సేవ చేస్తే.. దేశానికి సేవ చేయడమేనని ప్రధాని నరేంద్ర మోదీ నమ్ముతారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందుతున్నాయి. జేజేఎం, అమృత్ వంటి పథకాల ద్వారా 4 కోట్ల ఇళ్లకు తాగునీటి సౌకర్యం కల్పించారు. తాగునీటి కోసం ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనేది ప్రధాని కల. ఇవి కేవలం అంకెలు మాత్రమే కాదు... ఈ అంకెలు వెనుక పేద, మధ్య తరగతి కుటుంబాల అభివృద్ధి-సంక్షేమం ఉంది. పీఎం కిసాన్ కింద 11 కోట్ల మంది రైతులు లబ్ది పొందుతున్నారు... ఇందులో ఎలాంటి మధ్యవర్తులు లేరు. నేరుగా రైతుల ఖాతాలకే నగుదును జమ చేస్తున్నారు."అని ముఖ్యమంత్రి అన్నారు.

**కోవిడ్ వ్యాక్సిన్ తో 140 కోట్ల ప్రజలను కాపాడారు..** "ప్రపంచంలోని వివిధ దేశాలు సంక్షోభంలో కూరుకుపోతున్న సందర్భంలో నరేంద్ర మోదీ దేశానికి మంచి నాయకత్వం అందించారు. 140 కోట్ల మంది భారతీయులను కాపాడారు... వారికి ఇబ్బందులు కలగకుండా చేశారు.



# ఫ్యూచర్ సిటీలో ఎడ్యుకేషన్ హబ్

- తెలంగాణకు అత్యుత్తమ బిజినెస్ స్కూల్స్ రాకతో అగ్రగామి కార్పొరేట్ సంస్థల చూపు రాష్ట్రం వైపు -ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** ప్రపంచ ప్రఖ్యాత 'హార్వర్డ్ యూనివర్సిటీ' హైదరాబాద్‌లో ఔత్సాహికులకు ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులను డిసెంబర్ నుంచి అందించనున్నట్టు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణను 'గ్లోబల్ నాలెడ్జ్ హబ్'గా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని యూకే బిజినెస్ స్కూల్స్ బృందం భేటీలో అన్నారు. ఎంసీఆర్ హెచ్ ఆర్డీలో నిర్వహించిన భేటీలో యూకే హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడు కరణ్ బిలిమోరియా, బ్రిటిష్ కౌన్సిల్ డైరెక్టర్ జనక పుష్పనాథన్, చార్టర్డ్ అసోసియేషన్ ఆఫ్ బిజినెస్ స్కూల్స్ సీఈఓ ఫ్లోరా హామిల్టన్, బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ ప్రతినిధులతో సహా 30 మంది వివిధ యూకే యూనివర్సిటీ ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ యూకే బిజినెస్ స్కూల్స్ కు సంబంధించిన డీన్లు, ఉన్నత స్థాయి అధికారులతో చర్చిస్తూ, విశ్వవిద్యాలయాలకు అవసరాలకు తగ్గట్టు అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఎంఐటీ, పర్డ్యూ వంటి పలు ఐవీ లీగ్ యూనివర్సిటీలు హైదరాబాద్ లో ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు ప్రక్రియ మొదలైందన్నారు. విదేశీ విద్యాసంస్థల రాకతో స్థానిక విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలతో కలిసి పనిచేయడానికి, ఇక్కడే పరిశోధనలు చేపట్టడానికి దోహదపడుతుందన్నారు. యూకే బిజినెస్ స్కూల్స్ తెలంగాణలో ఏర్పాటైతే ప్రపంచ స్థాయి కార్పొరేట్ వ్యాపార సంస్థలు రాష్ట్రం వైపు చూస్తాయని అన్నారు. అదే సమయంలో రాష్ట్ర విద్యార్థులు, అధ్యాపకులకు అంతర్జాతీయ సంస్థలు, అంతర్జాతీయ అనుభవం, ప్రపంచ స్థాయి అవకాశాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ దిశగా హార్వర్డ్, ఎంఐటి, లండన్ విశ్వవిద్యాలయం, వర్జీనియా టెక్, నార్త్‌ఈస్టర్న్ విశ్వవిద్యాలయం వంటి అనేక ప్రముఖ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌లు, డ్యూయల్ డిగ్రీ కోర్సులు, అధ్యాపకుల శిక్షణ, పరిశోధన వంటి రంగాల్లో భాగస్వామ్యాలు ప్రారంభించవచ్చన్నారు. అలాగే విద్యార్థులకు ఇంగ్లీష్, జర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా యువతకు అత్యాధునిక నైపుణ్య శిక్షణ అందించేందుకు భారత్ ఫ్యూచర్ సిటీలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీని దాదాపు 30,000 ఎకరాల విస్తీర్ణంలో, దేశంలోనే మొట్టమొదటి నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

# ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం.. హెల్త్ కార్డుల వ్యవస్థ ప్రక్షాళనకు చర్యలు

- అక్టోబర్ 1 నుంచి నిధుల లభ్యత.. పెండింగ్ వైద్య బిల్లుల చెల్లింపులు, సీలింగ్ పెంపుపై దృష్టి
- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 100 శాతం గ్రాస్ వేతన అమలు చేయాలి
- 32 ప్రధాన డిమాండ్లపై అధికారులతో చర్చలు
- ఏపీ జేఏసీ చైర్మన్ ఎ.విద్యా సాగర్



**అమరావతి,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోందని, హెల్త్ కార్డుల వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు రాబోయే రెండు, మూడు నెలల్లో సమగ్ర చర్యలు చేపట్టనున్నట్లు ఏపీ ఎన్‌జీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన వెల్లడించారు. ఏపీ ఎన్‌జీఓ అసోసియేషన్ తరఫున రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్, రాష్ట్ర కార్యదర్శి డి.వి. రమణ సమావేశంలో పాల్గొన్నారు. హెల్త్ కార్డుల వ్యవస్థకు సంబంధించి ఉద్యోగుల నుంచి వసూలు చేసే మొత్తంతో పాటు ప్రభుత్వం అందించే మ్యాచింగ్ గ్రాంట్‌ను ఎలాంటి మధ్యంతర ఆటంకాలు లేకుండా నేరుగా ట్రస్ట్ ఖాతాలో జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు అక్టోబర్ నుంచి చర్యలు ఉంటాయని విద్యాసాగర్ ఆశ భావం వ్యక్తం చేశారు. అక్టోబర్ 1 నుంచి నిధులు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో ఆసుపత్రుల పెండింగ్ బిల్లుల చెల్లింపులు, హెల్త్ కార్డుల సీలింగ్ పెంపు వంటి అంశాలపై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రెండు, మూడు నెలల్లో హెల్త్ కార్డుల వ్యవస్థ ప్రక్షాళన ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా హెల్త్ కార్డుల వ్యవస్థలో ఉన్న సమస్యలను సమగ్రంగా సమీక్షించి పరిష్కరించనున్నట్లు విద్యాసాగర్ తెలిపారు. రాబోయే రెండు, మూడు నెలల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను ప్రక్షాళన చేసి, ఉద్యోగులకు ఇబ్బందులు లేకుండా మరింత పారదర్శకంగా, సులభతరంగా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు చెప్పారు. సీపీఎస్ పదవీ విరమణ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఎయిడెడ్, రెసిడెన్షియల్ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డుల సౌకర్యాన్ని కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఆసుపత్రుల్లో చికిత్స అనంతరం ఉద్యోగులు సమర్పించిన వైద్య బిల్లుల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, పెండింగ్ బిల్లులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరినట్లు పేర్కొన్నారు. పెన్షనర్లకు ట్రెజరీ నుంచి డైరెక్ట్ గా మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు చేసుకునే విధంగా ఉత్తర్వులు వచ్చాయని కానీ దానిమీద మార్గదర్శకాలు కూడా చరత గతని ఇవ్వాలని కోరారు. నేక యాప్‌లలో వివిధ రకాల సర్వేలు, వివరాలను నమోదు చేయాల్సి రావడంతో ఏఎన్ఎంలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా సమావేశంలో ప్రస్తావించినట్లు విద్యాసాగర్ తెలిపారు. వివిధ సర్వేలు, సేవలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే విధంగా ఒకే యాప్‌లో సమీకరించే చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారని చెప్పారు.

**32 ప్రధాన డిమాండ్లపై ఫలప్రదమైన చర్చలు..** ఏపీ ఎన్‌జీఓ సంఘం, ఏపీ జేఏసీ తరఫున హెల్త్ కార్డులతో పాటు వైద్య ఆరోగ్య శాఖలోని వివిధ కేడర్ల ప్రమోషన్లు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ 100% గ్రాఫ్ మరియు ట్రాన్స్ఫర్లు, ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ అప్‌గ్రేడేషన్, ఎఫ్‌టీఏల మంజూరు తదితర 32 ప్రధాన డిమాండ్లపై అధికారులతో ఫలప్రదమైన చర్చలు జరిగినట్లు విద్యాసాగర్ తెలిపారు. ఆయా అంశాలపై త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వెలువడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.




## దస్తావేజు పోయినది

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, చినఅవుటపల్లి, డోరు నెం.2-235 కాపురస్తుడు సరిహద్దు వెంకటరత్నం గారి కుమారుడు సరిహద్దు బాల వీర సుభాకర్ అనే నా/మా పేరిట ది.25-04-2014వ తేదీన గన్నవరం సబ్‌రిజిస్ట్రారు రిజిస్ట్రారు కార్యాలయంలో 1వ పుస్తకం, నెం.3438/2014రుగా రిజిస్ట్రీ కాబడిన ఒరిజినల్ పార్టీషన్ దస్తావేజుతో పాటు మరికొన్ని కాగితములు కలిగిన కవర్‌ను బండికి తగిలించుకొని, ది.13-09-2026వ తేదీన విజయవాడ, గాంధీనగర్‌లో సబ్‌రిజిస్ట్రారు కార్యాలయం ప్రక్కన జిరాక్సు తీసుకునేందుకు వెళ్లగా, ఎక్కడో జారిపడిపోయినవి. వెంటనే చుట్టుప్రక్కల ఎక్కడ వెదకిననూ ఒరిజినల్ ఇంటి కాగితములు కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి యుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9441412709

# నమో జయోభవ ..విజయోభవ

- ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వాద దీపం వెలిగించిన మంత్రి నారా లోకేష్.



**మంగళగిరి,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** ప్రపంచమంతా వికసిత్ భారత్ వైపు చూసేలా అభివృద్ధి,సంక్షేమం,సాధికారత, సుస్థిరతతో పాలన సాగిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు వేడుకలను ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహించారు. మన దేశాన్ని అభివృద్ధిలో ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా నిలిపే శక్తియుక్తులన్నీ మోదీ గారికి దేవుడు ప్రసాదించాలని ప్రార్థిస్తూ.. 'ఆశీర్వాద్ కా దియా' (ఆశీర్వాద దీపం) వెలిగించారు. అందరి ఆశీస్సులతో ప్రధాని మోదీ గారు వందేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలో దేశంలో మౌలిక సదుపాయాల కల్పన ఒక యజ్ఞంలా సాగుతోందని మంత్రి ప్రశంసించారు. సబ్ కా సాత్ - సబ్ కా వికాస్ (అందరి భాగస్వామ్యంతో అందరి అభివృద్ధి) అనే నినాదంతో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదరికాన్ని రూపుమాపేందుకు కృషి చేస్తున్నారని లోకేష్ కొనియాడారు.

## మంత్రి దుర్గేష్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేనాని వినయ్



**పెనుగంచిప్రోలు,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ సినిమాటో గ్రాఫీ మంత్రి కందుల దుర్గేష్ కి పెనుగంచిప్రోలు మండల జనసేన పార్టీ కార్యదర్శి దొడ్ల వినయ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఒంటరి మహిళ పెన్షన్ కు విడాకుల ధ్రువీకణ పత్రం తప్పనిసరి

### -ఎంపీడీవో సిహెచ్ చిన్న రాట్నాలు




**విస్సన్నపేట,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** ఒంటరి మహిళ పింఛన్ పొందేవారు భర్త నుండి విడాకులు తీసుకున్న ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని ఎంపీడీవో సి హెచ్ చిన్న రాట్నాలు తెలియజేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశామని మండల ప్రజా పరిషత్ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ బూత్ ల వివరాలు గ్రామాల వారీగా ఓటర్ల సమాచారం కూటమి పార్టీల సభ్యులకు వైసీపీ, వామపక్ష నాయకులకు సమావేశంలో అందజేశామన్నారు. 50 సంవత్సరాలు దాటిన వివాహ ఉత్సవ మహోత్సవ సంబరాలు జరుపుకోని మహిళలకు మండల తాసిల్దార్ ధ్రువీకరణ పత్రం రెవెన్యూ పంచనామా ద్వారా పొందవలసి ఉంటుందని మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి తెలిపారు.

## మూడు చక్రాల స్కూటర్ అందించిన మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు




**విస్సన్నపేట,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల టిడిపి పార్టీ కార్యాలయ ప్రాంగణంలో విభిన్న ప్రతిభావంతురాలు తెలుగింటి ఆడపడుచు వేము రజినీకి మండల టిడిపి అధ్యక్షుడు రాయల సుబ్బారావు చేతుల మీదుగా మూడు చక్రాల స్కూటర్ ను అందించారు. 1.30 లక్షల రూపాయలు 100% సబ్సిడీతో ఉచితంగా అందించడం జరిగిందని ఆయన చెప్పారు. 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు వయసు కలిగి సదరం సర్టిఫికెట్ ప్రకారం 70% పైగా వైకల్యం కలిగి ఉండిన వారికి కుటుంబ వార్షిక ఆదాయం మూడు లక్షల లోపు ఉన్నవారికి కనీసం 10 వ తరగతి పాస్, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సు ఉన్నవారికి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు మరియు తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

## పెడనలో అగ్నిప్రమాదం



**పెడన,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** పెడన పట్టణం కాపుల వీధి సాయి బాబా గుడి వద్ద కోరుమిల్లి శివ ఇంటి వద్ద ఉదయం 10 గంటలకు అగ్ని ప్రమాదం జరిగింది. కరెంట్ షాక్ సర్క్యూట్ జరగడం వలన ప్రమాదంలో ఫ్రిజ్ బీరువా వంట సామాగ్రి నిత్యవసర సరుకులు మొత్తం పూర్తిగా కాలిపోయినవి. డ్వాక్రా కట్టవలసిన 25 వేలు రూపాయలు కూడా పూర్తిగా కాలిపోయినవి. వారి పరిస్థితిని చూసి మాజీ జనసేన పార్టీ మాజీ కౌన్సిలర్ మట్టా శివ పావని ఈరోజు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని పావని విజ్ఞప్తి చేసారు

## తిరువూరులో వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



**తిరువూరు,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని జయకృష్ణ హాస్పిటల్ ఆవరణలో గణపతి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. జయకృష్ణ హాస్పిటల్ అధినేత డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు గారు ఆధ్వర్యంలో ప్రతిరోజూ స్వామివారికి విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ, గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గణపతి స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. దీంతో జయకృష్ణ హాస్పిటల్ ఆవరణలో ఆధ్యాత్మిక, భక్తి వాతావరణం నెలకొంది.

# విలేజ్ హెల్త్ క్లినిక్ నూతన భవనాలు ప్రారంభం

● కవులూరు,వెంకటాపురం,కోడూరు గ్రామాలలో కొత్తగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు









**జి.కొండూరు,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** మండలంలోని కవులూరు, వెంకటాపురం, కోడూరు గ్రామాలలో కొత్తగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనాలను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఒక్కొక్క విలేజ్ హెల్త్ క్లినిక్ నూతన భవనాలను 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 36 లక్షలు కేటాయించి నిర్మించారు. ముందు గా కవులూరు గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ కవులూరు గ్రామంలో రూ. 19.61 కోట్లతో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి రావడం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపా రు. ఆపదలో ఉన్న కవులూరు గ్రామ ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్ఓసీల ద్వారా ప్రభుత్వం రూ. 83.63 లక్షల ఆర్థిక సాయం అందించినట్లు తెలియజేశారు. కవులూరు గ్రామం లో డి.ఎం.ఎఫ్ గ్రాంట్ ద్వారా మొత్తం రూ. 1.27 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.

**వెంకటాపురం గ్రామంలో...** గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ వెంకటాపురం గ్రామంలో ఆరోగ్య కేంద్ర భవనం నిర్మాణం పూర్తవడంతో స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, ముఖ్యంగా అత్యవసర సందర్భాల్లో వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని తెలిపారు.

**కోడూరు గ్రామంలో...** కోడూరు గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని తెలిపారు. ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు కూడా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ప్రాథమిక వైద్య సేవలు అందుబాటు లో ఉండేలా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు. ఈ నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు, తహశీల్దార్ రిబ్కా రాణి, జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల గాంధీ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటే శ్వరరావు, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వుయ్యూరు నరసింహారావు, కవులూరు గ్రామ కూటమి నాయకులు, వెంకటాపురం గ్రామ టీడీపీ నాయకులు కేసరి వెంకటేశ్వర రెడ్డి,గ్రామ టీడీపీ నాయకులు, కోడూరు గ్రామ కూటమి నాయకులు మన్నే కోటిబాబు, గుడిపూడి శివ శంకర్,వివిధ గ్రామాల నుంచి అంకెం సురేష్, పచ్చిగోళ్ళ బాలకృష్ణ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు యర్రబోలు నరసింహారావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, జి.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు ముందే కొలికపూడి రాజకీయ చదరంగం.. తిరువూరులో ముందస్తు వ్యూహం



**తిరువూరు,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడకముందే ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు రాజకీయ కసరత్తుకు శ్రీకారం చుట్టారనే చర్చ నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ప్రభుత్వ రిజర్వేషన్లు ఇంకా ఖరారు కాకముందే వార్డుల వారీగా రాజకీయ పరిస్థితులను అంచనా వేస్తూ కూటమి నాయకులతో కలిసి ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నారని ఆయన వర్గీయులు చెబుతున్నారు. వార్డుల వారీగా కూటమి నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ స్థానిక రాజకీయ సమీకరణాలపై చర్చిస్తున్నట్లు సమాచారం. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కాకుండా ముందుగానే క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడంపై ఎమ్మెల్యే దృష్టి సారిస్తున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రత్యర్థి వర్గాల రాజకీయ కదలికలను గమనిస్తూ, అందుకు అనుగుణంగా వ్యూహాలను రూపొందించడంతో పాటు తనతో కలిసి వచ్చే నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. ఎవరు కలిసి వచ్చినా, రాకపోయినా తనతో నడిచే వారిని కలుపుకొని వార్డు స్థాయి నుంచి రాజకీయ బలాన్ని పెంచుకునే దిశగా కసరత్తు సాగుతోందని అంటున్నారు. మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు కాకముందే ఈ స్థాయిలో రాజకీయ ప్రణాళిక మొదలుపెట్టడం తిరువూరు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిందని స్థానిక రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. నోటిఫికేషన్‌కు ముందే వ్యూహం.. రిజర్వేషన్లకు ముందే కసరత్తు.. వార్డుల వారీగా సమీకరణాలు.. కూటమి శ్రేణులతో సమన్వయం --- తిరువూరు మున్సిపల్ ఎన్నికల కోసం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ముందుగానే రాజకీయ చదరంగాన్ని సిద్ధం చేస్తున్నారనే చర్చ జోరుగా సాగుతోంది వ్యాపార వర్గాలలో ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు గారి గెలిచిన తర్వాత మేము అందరం వ్యాపారాలు చక్కగా సజావుగా చేసుకుంటున్నామని వ్యాపార వర్గాలు హర్షవర్తపరుస్తున్నాయి

## ఈ నెల 27న వెన్నుపోటు పార్టీ వంచనపై వైసీపీ బీసీ గర్జన

### -బీసీలపై ప్రేమ ఉంటే చంద్రబాబు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలి




**కాకినాడ,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** బీసీలను ఇచ్చిన హామీలు బీసీలకు చేసిన అన్యాయంపై ఈ నెల 27వ తేదీన రాజమహేంద్రవరం కాతేరులో వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు పార్టీ వంచనపై బీసీ గర్జన అనే భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వైసీపీకి చెందిన బీసీ నాయకులు వెల్లడించారు. అంతేకాకుండా బీసీలపై చంద్రబాబుకు ప్రేమ ఉంటే తమ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ ఇద్దరిని డిప్యూటీ సీఎంలుగా నియమించారని అందువల్ల ఒకరికైనా ఆ పదవిని చంద్రబాబు ఇచ్చి బీసీలపై తనకున్న విజ్ఞతను తెలియజేయాలని వారు సూచించారు. గురువారం కాకినాడలోని జిల్లా వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు అల్లి రాజబాబు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ గతంలో వైసీపీ ప్రభుత్వం లో 34% బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని జీవో చేస్తే దానిని చంద్రబాబు వాళ్ళ పార్టీకి చెందిన కార్యకర్తతో కోర్టులో కేసు వేయించి ఆపివేసి బీసీలకు ద్రోహం చేశారన్నారు. ఇప్పుడు చంద్రబాబు 34% బీసీలకు రిజర్వేషన్ ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని చెప్పారు. జగన్ హయాంలో రాజ్యసభకు ఇద్దరిని బీసీలను పంపారని అలాగే 32 ఎమ్మెల్సీలలో 29 ఎస్సీ , ఎస్టీ, బీసీలకు ఇచ్చారని, అలాగే 13 జిల్లా పరిషత్తులకు గాను ఆరు జిల్లా పరిషత్లని బీసీలను చైర్మన్లగా ఎంపిక చేశారన్నారు. ఈ విధంగా బీసీలకు జగన్ అరుదైన స్థానాలు ఇచ్చి వారిని గౌరవించినట్లు పేర్కొన్నారు. 50ఏళ్లు దాటిన బీసీలకు పింఛను, నిరుద్యోగులలో అత్యధికులు బీసీ విద్యార్థులు ఉంటారని వారికి నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. జగన్ హయాంలో బీసీలకు రిజర్వేషన్లపై చట్టం చేసి పార్లమెంటుకు పంపినా దాన్ని కూడా చంద్రబాబు అడ్డుకున్నారని రాజబాబు చెప్పారు. చంద్రబాబును దివంగత సీఎం ఎన్టీఆర్ వెన్నుపోటు దారుడు అని అన్నారని ఆ వెన్నుపోటుకు సహాయం చేసిన జిల్లాకు చెందిన ఒక వెన్నుపోటు నేతకు రాజ్యసభ టికెట్ ఇవ్వకుండా అతనికి కూడా చంద్రబాబు వెన్నుపోటు పొడిచిన సంగతిని రాజబాబు గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో బీసీలు వైసీపీకి వెన్నుదన్నుగా నిలవాలని రాజబాబు కోరారు. ఈ సమావేశంలో వైసీపీకి చెందిన బీసీ నాయకులు నురుకుర్తి కిట్టు, గుబ్బల తులసి కుమార్, అనుసూరి ప్రభాకర్ రావు, ఒమ్మి రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## రూ.కోటి విరాళం అందించిన దాతకు కలెక్టర్ సత్కారం




**కాకినాడ,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** కాకినాడలో అత్యాధునిక కాన్సర్ వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో రెడ్ క్రాస్ నిర్మిస్తున్న "రెడ్ క్రాస్ క్యాన్సర్ బ్లాక్" లో బ్రాకీ థెరపీ బంకర్ నిర్మాణానికి 50 లక్షల రూపాయలు, జేఎన్టీయూకే నందు పూర్వ విద్యార్థుల కేంద్ర నిర్మాణానికి 50 లక్షల రూపాయలు మొత్తం ఒక కోటి రూపాయల నిధులు విరాళంగా అందజేసిన మన జిల్లాకు చెంది, ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన సీత ముత్యాల ని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అభినందించారు. భవన నిర్మాణాలకు నిదులు సమకూర్చిన తరువాత కాకినాడ వచ్చిన సీత రెడ్ క్రాస్ కాకినాడ జిల్లా మరియు రాష్ట్ర చైర్మన్ వై.డి. రామారావుతో కలిసి కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామారావు గతంలో సీత వారి తల్లి గారి పేరున రోటరీ వృద్ధాశ్రమ నిర్మాణానికి వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ వైద్యశాలకు, పాఠశాలల అభివృద్ధికి అనేక విరాళాలు అందచేశారని తెలియచేసారు. జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు భూరి విరాళాలు అందించిన సీత ముత్యాల ను కలెక్టర్ ఘనంగా సత్కరించి భవిష్యత్తులో కూడా జిల్లాలో జరిగే అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు తమ మద్దతు కొనసాగించవలసింది గా విజ్ఞప్తి చేసి వారిని, వారి కుటుంబ సభ్యులను అభినందించారు.

## కలెక్టరేట్ లో ఘనంగా విశ్వకర్మ జయంతి..



**విజయవాడ,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** సమస్త విశ్వానికి దివ్య వాస్తుశిల్పి శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగినక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నైపుణ్యం, సృజనాత్మకత, శ్రమ, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి విలువలు విశ్వకర్మ జయంతి స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. సంప్రదాయ కళలు, కళాకారుల క్షేమం, సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని.. విశ్వకర్మ యోజన ద్వారా సాధికారిత కల్పించేందుకు కృషిచేస్తున్నాయన్నారు. అర్హులైన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చేతివృత్తుల కళాకారుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఆధునిక నైపుణ్యాల సముపార్జన ద్వారా చేతివృత్తులకు కొత్త వైభవం వస్తుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన గాయకులు కరక రాజబాబు భక్తి సంగీత గీతాలాపన





**కాకినాడ,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** ఇంద్రప్రస్థ రెసిడెన్సీ లో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా టి.వి మరియు ఆకాశవాణి గాయకులు కరక రాజుబాబు గారిచే ఏర్పాటు చేసిన" భక్తి సంగీత గీతాలాపన" కార్యక్రమంలో ఆలపిస్తున్న దృశ్యం,ఆద్యంతం భక్తి పారవశ్యంతో తన్మయత్వం చెందిన భక్తులు. అనంతరం నగదు బహుమతి తోపాటు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందిస్తూ,అభినందించిన కార్యక్రమ నిర్వాహకులు శ్రీ ప్రసాద్, శ్రీమతి అనూరాధ దంపతులు మరియు శ్రీ మరియు శ్రీమతి నరసింహారావు దంపతులు. పిమ్మట గాయకులు రాజుబాబు అందరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు.

## దేవాదాయ శాఖ కమిషనర్ ను కలసిన చైర్మన్ చుంచు రమేష్ బాబు...



**పెనుగంచిప్రోలు,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థాన పాలక మండలి చైర్మన్ చుంచు రమేష్ బాబు గురువారం దేవాదాయ శాఖ కమిషనర్ కే. రాంచంద్ర మోహన్ ని ప్రధాన కార్యాలయం గొల్లపూడి నందు మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవస్థాన అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, పరిపాలనకు సంబంధించిన పలు అంశాలపై కమిషనర్ తో చర్చించారు. దేవస్థాన అభివృద్ధికి అవసరమైన చర్యలు, భక్తుల సౌకర్యాల మెరుగుదలకు సంబంధించిన అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మర్యాదపూర్వక భేటీ సందర్భంగా దేవస్థాన అభివృద్ధికి సంబంధించి పలు విషయాలపై సానుకూలంగా చర్చ జరిగింది.

## ఆర్.ఎస్.ఎస్. కార్యకర్త తునికి పాటి బ్రాహ్మం లు ఘన సన్మానం..



**పెనుగంచిప్రోలు,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** విశ్వ కర్మ జయంతి సందర్భంగ భారతీయ జనతా పార్టీ పెనుగంచిప్రోలు మండలం ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చెన్న నాగరాజు అద్వర్యంలో విశ్వాకర్మ జయంతి వేడుకను నిర్వహిచటం జరిగింది. అలాగే విశ్వకర్మ సామాజికవర్గనికి చెందిన ఆర్ ఎస్ ఎస్ కార్యకర్త తూనికపాటి బ్రహ్మం కు ఘనంగా సన్మానం చేయటం జరిగింది. భారతీయ జనతా పార్టీ విశ్వకర్మ సామాజికవర్గని గుర్తుయించి విశ్వకర్మ పేరుతో పథకాల్ని రూపొందించి వారి అభివృద్ధితో పాటు దేశ అభివృద్ధి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల అధ్యక్షులు కంభం నరసింహ స్వామి , మండల ప్రధాన కార్యదర్శి కార్ల గోపి జయంత్ , జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మన్నే మురళి , జిల్లా నాయకులూ చింత గోపాల్ రావు , రేగండ్ల గోపాల్రావు , మండల యువ మోర్చా అధ్యక్షులు తేకలపాటి హేమంత్ కుమార్ పాల్గొన్నారు..

# మల్కాజిగిరి స్టేషన్ అభివృద్ధి పనులు తనిఖీ



హైదరాబాద్ :సెప్టెంబరు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి) హైదరాబాద్ డివిజన్ సౌత్ సెంట్రల్ రైల్వేఅడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ డి. ఎస్ రామారావు మల్కాజిగిరి స్టేషన్ అభివృద్ధి పనులను ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, సిగ్నల్ అండ్ టెలికామ్ , గతి శక్తి అధికారులతో కలిసి గురువారం తనిఖీ చేశారు. అనంతరం రామారావు ను జెడ్ ఆర్ యు సీ సీ మెంబర్, ట్రైన్ ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నూర్, మల్కాజిగిరి స్టేషన్ మేనేజర్ శంషాహుల్ హాక్ ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో పలువురు రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్**

**పాల్గొన్న మున్సిపల్ అధికారులు, జీడిమెట్ల సర్కిల్ సిబ్బంది**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17, (వార్తాప్రభ)** : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ జోన్ కార్యాలయంలో గురువారం జాతీయ పతాకావిష్కరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ (ఐఏఎస్) ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేసి త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజా పాలన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఉద్యోగి పౌరులకు సత్వర సేవలందించేందుకు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్-55 ఉప కమిషనర్ డి. శంకర్ సింగ్, కుత్బుల్లాపూర్ జోనల్ అధికారులు, జీడిమెట్ల సర్కిల్ విభాగాల అధికారులు మరియు కార్పొరేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈతను పాఠ్యాంశంగా చేర్చాలి : కోల రవీందర్ ముదిరాజ్ డిమాండ్

**విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పాలకుల్లో స్పందన కరవు: పర్యావరణ ప్రేమికుడి ఆవేదన**

**నిర్ణయం తీసుకోకుంటే వినాయక నిమజ్జనం తర్వాత గృహనిర్బంధ నిరాహార దీక్షకు హెచ్చరిక**



**సూరారం, సెప్టెంబర్ 17, (వార్తాప్రభ)** : నీటి ప్రమాదాల బారిన పడి విద్యార్థులు, యువకులు ప్రాణాలు కోల్పోకుండా ఉండాలంటే ఈతను పాఠశాల స్థాయి నుంచే తప్పనిసరి పాఠ్యాంశంగా చేర్చాలని సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే విధానపరమైన నిర్ణయం తీసుకోకపోతే రానున్న వినాయక నిమజ్జనం అనంతరం గృహనిర్బంధంలో నిరాహార దీక్ష చేపడతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కోల రవీందర్ ముదిరాజ్ మాట్లాడారు. ఈత రానివారు నీటిలో దిగరాదన్న కనీస స్పృహను పిల్లల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పాము, తేలు కాటు ప్రమాదకరమని, విద్యుత్ తీగలు తాకరాదని ఇంట్లో, బడుల్లో నేర్పించే సమాజం.. ఈత రాకపోతే చెరువులు, కాల్వల్లోకి దిగవద్దని ఎందుకు బోధించడం లేదని ప్రశ్నించారు. సంగారెడ్డి జిల్లాలో ఇటీవల జరిగిన దుర్ఘటనలో నీట మునిగిన ఆరుగురిలో ఈత వచ్చిన ఇద్దరు ప్రాణాలతో బయటపడగా, ఈత రాని నలుగురు మృతి చెందడం ఈత ఆవశ్యకతను చాటుతోందని గుర్తుచేశారు. ఈత వచ్చిన వారు నీటిపై తేలుతూ శ్వాస తీసుకోగలరని, రానివారు భయంతో మునిగిపోతారని వివరించారు. అలాంటి సమయాల్లో రక్షించేందుకు నీటిలోకి వెళ్లకుండా చీర, ధోవతి, తాడు లేదా కర్ర అందించే విధానాలను, తలవెంట్రుకలు పట్టుకుని లాగే పద్ధతులను తరగతి గదుల్లో థియరీ రూపంలో బోధించాలని సూచించారు. నాలుగో తరగతి నుంచే ఈతను ప్రాథమిక అంశంగా చేర్చి పరీక్షల్లో కనీసం రెండు మార్కులు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లోనూ ఈతను ప్రాధాన్యతగా నిర్ణయిస్తూ జీవో విడుదల చేయాలని కోరారు. దీనికోసం ప్రత్యేకంగా స్విమ్మింగ్ పూల్స్ నిర్మించాల్సిన పనిలేదని, తరగతి గదుల్లో ప్రాథమిక అవగాహన కల్పిస్తే తల్లిదండ్రులే ప్రాక్టికల్‌గా ఈత నేర్పిస్తారని తెలిపారు. గత 25 ఏళ్లుగా వైఎస్ రాజశేఖర రెడ్డి హయాం మొదలుకొని ప్రస్తుత ముఖ్యమంత్రి వరకు, 32 మంది జిల్లా కలెక్టర్లు, గవర్నర్లు, విద్యాశాఖ మంత్రులు, విద్యావేత్త ఐఐటీ రామయ్యకు ఎన్నో వినతిపత్రాలు సమర్పించినట్లు పేర్కొన్నారు. ఇటీవల విద్యాశాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి విజ్ఞప్తి చేయగా, క్రీడల్లో ఒక పాఠ్యాంశంగా చేర్చుతామని సానుకూలంగా స్పందించారని తెలిపారు. పిల్లలు లేక ఎన్నో పూజలు చేసి అల్లారుముద్దుగా పెంచుకున్న కన్నబిడ్డలు నీటిలో మునిగి చనిపోతే ఆ తల్లిదండ్రుల కడుపుకోత వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత ధర్నాలు చేసి పరిహారం డిమాండ్ చేయడం కాకుండా, ముందుగానే నివారణ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈత ఆవశ్యకతపై పొడుపుకథ రూపంలో తాను స్వయంగా పాఠ్యాంశాన్ని రూపొందించి ప్రభుత్వాలకు అందజేశానని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అధికారికంగా పాఠ్యాంశంలో చేర్చేవరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.

# "అనురాగ్" ఆధ్వర్యంలో ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా "సేవా దివస్" నిర్వహణ

**హైదరాబాద్, సెప్టెంబరు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మానవాళికి కి సేవ చేయడం అనునది అత్యంత సంతోషకరమైనదిభారతదేశ గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా, దేశవ్యాప్తంగా ఒక నెలపాటు "సేవా దివస్"గా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా, అనురాగ్ స్పెషల్ స్కూల్ కృతజ్ఞతాభావంతోనేడు సేవా కార్యక్రమంలో పాల్గొంది. దేశానికి ఆయన అందిస్తున్న నిస్వార్థ సేవకు మా హృదయపూర్వక కృతజ్ఞతగా, అనురాగ్ స్పెషల్ స్కూల్ మా ప్రత్యేక పిల్లల కోసం ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. పిల్లలలో ఆనందం, ఆత్మవిశ్వాసం మరియు చిరునవ్వులు తీసుకురావడానికి ఆటలు, సరదా కార్యక్రమాలు మొదలయిన కార్యక్రమాలు చేపట్టింది. తరువాత, పిల్లలందరికీ ప్రత్యేక మధ్యాహ్న భోజనం ప్రేమతో మరియు శ్రద్ధతో ఏర్పాటు చేయబడింది. పిల్లలందరూ కలిసి ఆనందంగా భోజనం చేస్తూ, ఆహ్లాదకరమైన మరియు పండుగ వాతావరణాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమం సేవ, సమగ్రత మరియు కరుణ అనే విలువలపై మా విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. గౌరవనీయ ప్రధానమంత్రి ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్న ఈ విలువలకు అనుగుణంగా, మరింత బలమైన, మరియు సమగ్ర భారతదేశ నిర్మాణానికి ఆయనకు మంచి ఆరోగ్యం, మరియు నిరంతర మార్గదర్శకత్వం కలగాలని "అనురాగ్" స్పెషల్ స్కూల్ "రామ్"కోరారు.




# తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**చంద్ర చంద్రపురి కాలనీ బిజెపి అధ్యక్షులు కర్లపూడి జోగారావు.**

**జవహర్ నగర్, సెప్టెంబర్ 17(వార్తా ప్రభ)** : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ జవహర్ నగర్ చంద్రపురి కాలనీ డివిజన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం వీరభద్ర కాలనీలో జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రపురి కాలనీ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కర్లపూడి జోగారావు మాట్లాడుతూ, తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొన్న పోరాటయోధులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "తెలంగాణ విమోచన పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నిజాం పాలన, రజాకార్ల అరాచకాలను ఎదుర్కొని ప్రజల స్వేచ్ఛ కోసం ఎంతోమంది పోరాటం చేసి తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోకూడదు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడానికి జరిగిన చారిత్రాత్మక పోరాటాన్ని స్మరించుకుంటూ, విమోచన పోరాటంలో అమరులైన వీరులకు గౌరవం అర్పించాలి. చరిత్రను వాస్తవాలతో భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని జోగారావు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ రూరల్



జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ కుర్ర పుణ్యరాజు, మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు, రాష్ట్ర నాయకురాలు ముత్యం సుజాత, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి రెడ్డి శెట్టి మాధవి, ప్రధాన కార్యదర్శి వేపుల సన్నీ, మహేష్ గౌడ్, శ్రీనివాసరెడ్డి, లక్ష్మీరెడ్డి, రాజేశ్వరి, భవాని, సందీప్ ముదిరాజ్, నవీన్ కురుమ, మహేందర్, మూర్తి, శివశంకర్, మల్లికార్జున్ గౌడ్, రాజేశ్వర్ పటేల్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు.

# దేశం కోసం మోదీ తన జీవితాన్ని అంకితం చేశారు-ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మోదీ జయంతి సందర్భంగా నాగారంలో రక్తదాన శిబిరం**





**కీసర, నాగారం, సెప్టెంబర్ 17(వార్తా ప్రభ):** దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జయంతిని పురస్కరించుకుని నాగారం డివిజన్ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం మరియు జన్మదిన వేడుకల్లో బీజేపీ నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డితో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, భారతదేశ గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని అన్నారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని, రక్తదానం మహాదానమని అన్నారు. మనం అందించే ఒక యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉందని, సమాజ సేవకు, మానవత్వానికి ఇలాంటి కార్యక్రమాలు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి ఆయురారోగ్యాలు, సంపూర్ణ ఆరోగ్యం కలగాలని, దేశ ప్రజలకు మరింత సేవ చేసే శక్తి, సామర్థ్యం ఆయనకు ప్రసాదించాలని ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆకాంక్షించారు. మోదీ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ప్రజాసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, మాజీ జడ్పీటీసీ మునిగంటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఘనపురం శ్యాంసుందర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బుధవరం లక్ష్మి, నాగారం డివిజన్ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్, మాజీ ఎంపీటీసీ తరిగొప్పుల బలరాం, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు రామారాం మహేందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు బుధవరం వేణుగోపాల్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కర్ర వెంకటేశ్వర్, వల్లాల శ్రీనివాస్ గౌడ్, ఎలసాని నాగరాజు యాదవ్, కార్యదర్శులు సురేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, రవీందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు.

# కబ్రిస్తాన్ భూమిపై కబ్జాయత్నాలను అడ్డుకోండి

**-తాహసిల్దార్ కు స్థానికుల వినతి**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లిలో వందల ఏళ్ల చరిత్ర కలిగిన కబ్రిస్తాన్ భూమిపై కబ్జా యత్నాలు జరుగుతున్నాయంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. మదీనగూడ గ్రామంలోని సర్వే నంబర్ 214లోని 4.22 ఎకరాల జీటీఎస్ కబ్రిస్తాన్ భూమిని పరిరక్షించాలని కోరుతూ శేరిలింగంపల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ స్థలంలో సుమారు 400 ఏళ్ల నాటి సమాధులు ఉన్నాయని తెలిపారు. మదీనగూడ సర్వే నంబర్ 214గా ఉన్న భూమిని మియాపూర్ సర్వే నంబర్ 44/1గా పేర్కొంటూ కొందరు కబ్జాకు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. ఈ విషయంలో రెవెన్యూ రికార్డులను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని కోరారు. పహాణీ, ఆర్ఓఆర్ రికార్డుల్లో సర్వే నంబర్ 214 భూమిని కబ్రిస్తాన్ ప్రభుత్వ భూమిగా నమోదు చేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. అంతేకాకుండా 2013 జిల్లా గెజిట్‌లోనూ గ్రేవ్‌యార్డ్‌గా పేర్కొన్నట్లు తెలిపారు. సంబంధిత రికార్డులన్నింటినీ సమగ్రంగా పరిశీలించి, కబ్రిస్తాన్ భూమి హద్దులను స్పష్టంగా నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు. చారిత్రక ప్రాధాన్యం ఉన్న కబ్రిస్తాన్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, భూమిని పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అన్వర్ షరీఫ్, మహ్మద్ రోషన్ అలీ, సయ్యద్ అహ్మద్, షేక్ జమీర్, షేక్ సాబేర్, మహ్మద్ వజీర్, మహ్మద్ ఖాజా, సయ్యద్ హనీఫ్ అహ్మద్, మహ్మద్ ఖుతుబుద్దీన్ తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్

## పోలీసుల మధ్య నమ్మకం, సహకారం పెంపొందితే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యం.

## - పోలీసు కమిషనర్ డా.ఏం.రమేష్






**శేరిలింగంపల్లి,సెప్టెంబరు 17 (వార్తాప్రభ)**:ప్రజల సంక్షేమం, భద్రత, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేయడమే ప్రజాపాలన ప్రధాన లక్ష్యమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం.రమేష్ అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పోలీసు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా,వేగంగా, బాధ్యతాయుతంగా సేవ లందించాలని సూచించారు .ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణతో పాటు మహిళలు,బాలికలు, వృద్ధులు, వలస కార్మికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు చట్టాలను గౌరవించి పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజలు, పోలీసుల మధ్య నమ్మకం, సహకారం పెంపొందితే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, ఎస్‌బీ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, అదనపు డీసీపీ షమీర్‌తో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బిజెపి నేత జితేందర్ ఆధ్వర్యంలో ఘనంగా హైదరాబాద్ విమోచన దినోత్సవం



**శేరిలింగంపల్లి,సెప్టెంబరు 17 (వార్తాప్రభ)** :హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని హాఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో హాఫీజ్‌పేట్ చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు .నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దురాగతాలకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ దృఢ సంకల్పంతో చేపట్టిన 'ఆపరేషన్ పోలో'తో 1948 సెప్టెంబరు 17న హైదరాబాద్ సంస్థానానికి విముక్తి లభించి భారత యూనియన్‌లో విలీనమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీధర్‌రావు, శ్రీశైలం కురుమ, జగన్‌గౌడ్, శివాజీ, మనోజ్‌యాదవ్, మహేష్‌గౌడ్, కార్తీక్, చందు, గోవింద్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నరసింహ బస్తీలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ పరిశీలన

**ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన డిప్యూటీ కలెక్టర్ ప్రసునాంబ**

**కంప్యూటర్ ఆపరేటర్లు, బీఎల్ఓలతో సమీక్ష**



**గాజులరామారం, సెప్టెంబర్ 17, (వార్తాప్రభ)** : ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నరసింహ బస్తీలో కొనసాగుతున్న ఓటర్ల మ్యాపింగ్ కార్యక్రమాన్ని తెలంగాణ సీఈఓ కార్యాలయ డిప్యూటీ కలెక్టర్ ప్రసునాంబ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ద్వారా జరుగుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియను కంప్యూటర్ ఆపరేటర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), బీఎల్ఓ సూపర్వైజర్లతో సమావేశమై క్షేత్రస్థాయి పరిశీలన, ఓటర్ల జాబితా సవరణ తీరుతెన్నులపై చర్చించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మరియు ఏఈఆర్ఓతో పాటు ఏఈఆర్ఓ అనురాగ్, రెవెన్యూ, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఆర్థిక మందగమనం.. విదేశాలకు వెళ్లడం మానేస్తున్న జనాలు

తెలుగు రాష్ట్రాలకు విమానయాన కేంద్రంగా.. నిరంతరం దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికులతో సందడిగా ఉండే హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఒక్కసారిగా మందగించింది. అమెరికా, యూరప్, గల్ఫ్ దేశాలతో పాటు దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు బలమైన కనెక్టివిటీ కలిగిన ఈ ఎయిర్‌పోర్ట్‌లో ఇప్పుడు ప్రయాణికుల రాకపోకలు గణనీయంగా తగ్గడం విమానయాన రంగంలో పెద్ద చర్చకు దారితీసింది. ఆకాశంలో విమాన సర్వీసులు తగ్గడమే కాకుండా టెర్మినల్‌లో అడుగుపెట్టే ప్రయాణికుల సంఖ్య కూడా ఆందోళనకరంగా పడిపోయింది.తాజా గణాంకాలను పరిశీలిస్తే.. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టు నెలలో ఎయిర్‌పోర్ట్ ట్రాఫిక్‌లో స్పష్టమైన తగ్గుదల నమోదైంది. గతేడాది ఆగస్టులో సుమారు ఇరవై నాలుగు లక్షల పైచిలుకు మంది ఈ విమానాశ్రయం ద్వారా ప్రయాణించగా.. ఈ ఏడాది అది ఇరవై ఒక్క లక్షల యాభై వేలకు పైగా మాత్రమే నమోదైంది. అంటే దాదాపు రెండు లక్షల ఎనభై వేలకు పైగా ప్రయాణికులు తగ్గారు. దేశీయంగా ముంబై, ఢిల్లీ, బెంగళూరు వంటి నగరాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య పదమూడు శాతానికి పైగా తగ్గితే అంతర్జాతీయ ప్రయాణికుల రద్దీ ఏకంగా ఇరవై ఆరు శాతం వరకు పడిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. దీనికి తోడు ఎయిర్‌పోర్ట్‌లో విమానాల రాకపోకల సంఖ్య కూడా పద్నాలుగు శాతానికి పైగా తగ్గిపోయింది. ఈ రద్దీ తగ్గుదల వెనుక అనేక ఆర్థిక, సామాజిక అంశాలు బలంగా పనిచేస్తున్నాయి. విమాన ఇంధన ధరలు భారీగా పెరగడంతో విమానయాన సంస్థల నిర్వహణ ఖర్చులు ఎక్కువై టికెట్ ధరలను పెంచాల్సి వచ్చింది. ఈ అధిక భారంతో సాధారణ ప్రయాణికులు తమ పర్యటనలను వాయిదా వేసుకోవడం లేదా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవడం జరుగుతోంది. మరోవైపు మధ్యప్రాచ్యం వంటి కీలక అంతర్జాతీయ ప్రాంతాల్లో నెలకొన్న భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల వల్ల విమాన సంస్థలు తమ షెడ్యూళ్లను, రూట్లను మార్చుకోవాల్సి వచ్చింది. గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికులు, అమెరికా వెళ్లే విద్యార్థులు, ఐటీ ఉద్యోగుల ప్రయాణాల్లో వచ్చిన మార్పులు కూడా ఇంటర్నేషనల్ ట్రాఫిక్‌పై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపాయి.ఎయిర్‌పోర్ట్‌లో ప్రయాణికుల సంఖ్య తగ్గడం అనేది కేవలం టికెట్ల అమ్మకాలకు మాత్రమే పరిమితం కాకుండా స్థానిక ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుంది. ఎయిర్‌పోర్ట్ ఆవరణలోని రెస్టారెంట్లు, రిటైల్ షాపులు, క్యాబ్ సర్వీసులు, హోటళ్లు , కార్గో విభాగాలు తీవ్ర మందగమనాన్ని ఎదుర్కొంటున్నాయి. అయితే దేశంలోని కొన్ని ఇతర ప్రధాన ఎయిర్‌పోర్టలలో ట్రాఫిక్ స్థిరంగానే ఉండటంతో ఇది పూర్తిగా స్థానిక మార్పుల వల్ల జరిగిందా లేక అంతర్జాతీయ డిమాండ్‌లో వచ్చిన వ్యత్యాసమా అనేది రాబోయే పండుగల సీజన్ గణాంకాలను బట్టి స్పష్టమవుతుంది.

## స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంతో ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన

**- తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్**







**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 17 :(వార్త ప్రభ ప్రతినిధి)**స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంతో ప్రజల్లో పరిశుభ్రతపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం జెడి నగర్ రామాలయం వద్ద స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జోనల్ కమిషనర్ కె. షమ్మీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరిలో కల్పించవచ్చని అన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన నగరాన్ని నిర్మించగలమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, వీధులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. ప్రజలు స్వచ్ఛతా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని విజయవాడను పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మూమినేని ప్రసాద్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇన్‌చార్జ్ రామారావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, నగరపాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం సేవా సమితి వ్యవస్థాపకఅధ్యక్షులు వేముల వెంకట్రావు నీ పరామర్శించిన వెస్ట్ జోన్ ఏ సీ పీ దుర్గారావు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, విఘ్నేష్ స్టూడియో అధినేత వేముల వెంకట్రావు ఇటీవల మోకాలు సర్జరీ చేపించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన్ని వెస్ట్ జోన్ ఏ సీ పీ ఎన్ ఎస్ వీ కే దుర్గారావు గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఏ సీ పీ మాట్లాడుతూ వెంకటరావు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా సమితి పేరు మీద ఎన్నో సేవా సంస్థలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, యూనిఫాం, ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ సామాజిక సేవ లో తనవంతు కృషి చేస్తున్నారన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని తిరిగి వచ్చి పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో అంగరంగ వైభవంగా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు ప్రారంభం

**ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సంపూర్ణ స్వచ్ఛత సాధ్యం: స్వచ్ఛంద్ర కార్పొరేషన్ ఎండి బి. సునీల్ కుమార్ రెడ్డి**

**స్వచ్ఛతా హి సేవా ప్రతి ఒక్కరి బాధ్యత: కమిషనర్ ధ్యానచంద్ర**








**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో "స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. జోనల్ కమిషనర్ల ఆధ్వర్యంలో "సేవతోనే స్వచ్ఛత సాధ్యం" అనే సందేశంతో వివిధ స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించారు.సర్కిల్-1 పరిధిలోని భవానీపురం నేతాజీ స్కూల్ వద్ద విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ బి. సునీల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బి. సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమమని తెలిపారు. ప్రతి వీధి, ప్రతి చెత్త సేకరణ కేంద్రం, ప్రతి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వ్యర్థాల నుంచి సంపదను సృష్టించే విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వ్యర్థాల నిర్వహణ విషయంలో ప్రతి ఒక్కరిలో వ్యక్తిగత బాధ్యత, ఆలోచనా విధానంలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుధ్య కార్మికులు మాత్రమే స్వచ్ఛత పనులు చేయాలనే భావనను విడనాడి, ప్రతి పౌరుడు తన పరిసరాల పరిశుభ్రతలో భాగస్వామి కావాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం పెరిగితే పారిశుధ్య కార్మికులపై పని భారం తగ్గడంతో పాటు నగరం మరింత పరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు.స్వచ్ఛత కార్యక్రమాల నిర్వహణలో విజయవాడ నగర పాలక సంస్థ సమర్థవంతంగా పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీలలో విజయవాడ కొనసాగుతుండటం, స్వచ్ఛ వాయు సర్వేక్షణలో రెండో ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి పౌరుడు స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వామ్యమై పరిశుభ్రమైన నగర నిర్మాణం వైపు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. నదిలో మనం ఏది వేస్తామో అదే చివరకు మనకు తిరిగి వస్తుంది అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన ప్రత్యేక నిమజ్జన ప్రాంతాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలని కోరారు. కాలువలు, నదులు, ఇతర నీటి వనరుల్లో వ్యర్థాలు వేయడం వల్ల అవే తిరిగి నగరంలో సమస్యలకు కారణమవుతాయని తెలిపారు.స్వచ్ఛతా హి సేవాలో భాగంగా విద్యార్థులకు నాలుగు రంగుల చెత్తబుట్టల వినియోగంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఆకుపచ్చ, నీలం, ఎరుపు, నలుపు రంగుల బుట్టల్లో ఏయే రకాల వ్యర్థాలను వేయాలనే అంశాలను స్టాళ్ల ద్వారా వివరించారు. అలాగే వ్యర్థాల నుంచి సంపదను సృష్టించే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మహిళలు, విద్యార్థులకు గుడ్డ సంచులను పంపిణీ చేశారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.అనంతరం నాలుగు రంగుల చెత్తబుట్టల వినియోగం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛతపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ, చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీబొజ్జ గణపతి సేవా సమితి ఆధ్వర్యంలో 2500 మంది భక్తులకు అన్న సమారాధన

**పేరా బత్తుల రమణ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించిన నాగుల్ మీరా**





**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 17: (వార్త ప్రభ ప్రతినిధి)** వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా 48వ డివిజన్లోని కటికల మస్తాన్ వీధిలో శ్రీబొజ్జ గణపతి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నూర్బాష్ కార్పొరేషన్ చైర్మన్ కే. నాగుల్ మీరా గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు. తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో సుమారు 2500 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా బొజ్జ గణపతి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా వినాయక చవితి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలను పేరాబత్తుల రమణ,అలాగే పేరాబత్తుల వీరకుమార్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గత ఏడాది నుంచి వినాయక చవితి పందిళ్లకు ఉచితంగా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందని ఆయన చెప్పారు. వినాయకుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పేరాబత్తుల రమణ మాట్లాడుతూ బొజ్జ గణపతి సేవాసమితి, ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో గత మూడేళ్లుగా జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలలో తమ నాయకులు నాగుల్ మీరా పాల్గొనడం తమకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. కార్యక్రమానికి సహకరించిన వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం 48వ డివిజన్ అధ్యక్షుడు బెవర జోగేశ్వరరావు, అత్తులూరి పెద్దబాబు, మరుపిళ్ళరాజేష్, ఐతా కిషోర్, చొక్కర అప్పారావు, ఎస్ కె. సుభాని, నెర్జీ రామారావు, అడ్డూరి శంకర్, ముచ్చిపల్లి శ్రీను, నెర్జి పోలయ్య, పొన్నాడ రాము, ఉప్పాడి రాము, రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్, తెలుగుదేశం మహిళా నాయకురాళ్లు బంక నాగమణి, పేరాబత్తుల రాజేశ్వరి, ఈది పార్వతి, వీర్ల రమణమ్మ, బొంత సీత, దాసరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

**కొండ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యం. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి**







**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరాభివృద్ధికి, మరియు కొండ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు.విజయవాడలో కొండ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల సమస్యలు అక్కడ చేపట్టాల్సిన నిర్మాణ సవాళ్లు మరియు విజయవాడ అభివృద్ధిపై స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాలలో గురువారం సమీక్ష నిర్వహించారు.. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రజా ఫిర్యాదుల శాఖ మరియు ఎ ఎస్ సీ ఐ అమలు చేస్తున్న ఈ సమీక్షలోమాజీ కేంద్ర మంత్రి విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి), ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ , మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర , మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ,రాష్ట్ర ఎన్నికల కమిషన్ మాజీ కమిషనర్ ,ఎ ఎస్ సీ ఐ డైరెక్టర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ , గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి కొర్లపాటి హెప్సిబా రాణి,స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ కళాశాల డైరెక్టర్ శ్రీకొండ రమేష్,పలు ఏజెన్సీల ప్రతినిధులు ఈ కార్యశాలలో పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ విజయవాడ నగరాభివృద్ధి తో పాటు కొండప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పశ్చిమ లో విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నామని తెలిపారు చెన్నైకి చెందిన పలు ఏజెన్సీల ప్రతినిధులతో కలిసి మురికినీటి వ్యవస్థ పారుదల, వరదనీటి నిర్వహణ ఎలా చేపట్టాలన్న అంశంపై కార్యశాలలో చర్చించామన్నారు.ఇంద్రకీలాద్రిని ఆధ్యాత్మిక క్షేత్రంగా మార్చడంతో పాటు , పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయడంపై దృష్టి సారించామని ఎమ్మెల్యే సుజనా తెలిపారు రానున్న దసరా ఉత్సవాల నేపథ్యంలో సామాన్య భక్తులకు సులభంగా, త్వరితగతిన అమ్మవారి దర్శనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండకుండా సామాన్యులకు పెద్దపీట వేసేందుకు వినూత్న విధానాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే సుజనా చౌదరి స్పష్టం చేశారు.ఎ ఎస్ సీ ఐ డైరెక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే ముందస్తు ప్రణాళిక ఉండాలన్నారు,సరైన ప్రణాళిక ఉంటే నిధులకు కొరత ఉండదుపట్టణాభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని పట్టణాభివృద్ధి కోసం యూసీఎఫ్ కింద రూ.లక్ష కోట్లు కేంద్రం కేటాయించిందన్నారు వీటిని ఉపయోగించుకుంటే పట్టణాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారుకొండ ప్రాంతాలసమస్య ఒక్క రోజుతో పరిష్కారం అయ్యేది కాదన్నారు. అందరి సహకారంతోనే అది సాధ్యమని ప్రమాదకర ప్రాంతాల్లో ఉన్న వారికి విధిగా పునరావాసం కల్పించాలిసమస్యలు ఎక్కడున్నాయి, పరిణామాలు ఏంటనేది చూడాలన్నారు ముందుగా సమస్యను గుర్తించి...దానికి పరిష్కారం ఆలోచించాలని నిమ్మగడ్డ రమేష్ తెలిపారు..

## " కాణీపాకం శ్రీ వినాయక స్వామికి పట్టువస్త్రాలు సమర్పణ "



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 17 :(వార్త ప్రభ ప్రతినిధి)**కాణీపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం నుండి ఈరోజు పట్టువస్త్రాలు సమర్పించడమైనది.ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ),కార్యనిర్వాహణాధికారి వి.కె.శీనానాయక్, అర్చకులు, ట్రస్ట్ బోర్డు మెంబర్స్,వైదిక కమిటీ సభ్యులు గురువారం ఉదయం పట్టు వస్త్రాలు సమర్పించారు.చైర్మన్, కార్యనిర్వాహణాధికారి, సిబ్బందికు కాణీపాకం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ స్వాగతం పలికి, ఆలయ మర్యాదలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు లింగంబొట్ల దుర్గా ప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు శ్రీ కోట రవి కుమార్, ముఖ్య అర్చకులు శ్రీ ఆర్. శ్రీనివాస శాస్త్రి, వైదిక కమిటీ సభ్యులు వి. శ్రీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ వర్ల రామయ్య కి యేమినేని రచనలు అందజేత

**సామజిక చైతన్య రచనలు రమణ ఇంకా ఎన్నో రాయాలి-ఎమ్మెల్సీ వర్ల రామయ్య**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** సామాజిక చైతన్య రచనలు యేమినేని వెంకట రమణ మునుముందు ఇంకా ఎన్నో రాయాలని ఎమ్మెల్సీ వర్ల రామయ్య ఆకాంక్ష వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టు, నవ్యంధ్ర రచయితల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి యేమినేని వెంకట రమణ ఎమ్మెల్సీ వర్ల రామయ్య ని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యేమినేని వెంకట రమణ తాను రచించిన "జర్నలిస్టుగా నా జ్ఞాపకాల సవ్వడి" (మూడు దశబ్దాల యాదార్థ గాథల సమాహారం), రమణీయం పుస్తకాలు ఎమ్మెల్సీ వర్ల రామయ్య కి అందజేశారు. నేరాలు ఘోరాలు ఎందుకు జరుగుతున్నాయి నియంత్రణ మార్గాలు రమణ వివరించిన తీరు బాగుందని అలాగే సామాజిక ఇతి వృత్తాలతో కూడిన రమణీయం ఇంకా ఇంకా బాగుందని ఇలాంటి సామాజిక చైతన్య రచనలు ఇంకా ఇంకా రాయాలని వర్ల రామయ్య అన్నారు.

## విశ్వకర్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 17 :(వార్త ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ నందు విశ్వకర్మ జయంతి వేడుకలను వి యం సి సిబ్బంది తో అదనపు కమిషనర్ జనరల్ ఏ. రవీంద్రరావు ఘనంగా నిర్వహించారు.ముందుగా విశ్వకర్మ గారి పటానికి పూలమాల అర్పించారు, ఈ సందర్భంగా అదనపు కమిషనర్ జనరల్ ఏ. రవీంద్రరావు మాట్లాడుతూ విశ్వకర్మ బ్రహ్మ దేవుని కుమారునిగా పురాణాలు చెబుతున్నాయి. విశ్వకర్మ సకల కళలకు ఆదిదేవుడు, అధిపతని, దేవలోకాలను నిర్మించిన భవన శిల్పి, వాస్తు శిల్పి, స్థపతని (ఆర్కిటెక్చర్). దేవతలకు ఆకాశాన విహరించే పుష్పక విమానాలు, ఆయుధాలు, వివిధ రకాల సువర్ణాభరణాలు మరియు పనిముట్లను సృష్టించి ఇచ్చిన రూప శిల్పిని, విశ్వకర్మ భగవానుడు సమస్త హస్తకళలన్నింటికి ఆది దేవుడు మరియు విశ్వము ప్రధాన రూపశిల్పి అని, విశ్వకర్మ ప్రపంచానికి దైవ యాంత్రికుడు (ఇంజనీరు) అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, అకౌంట్స్ ఎగ్జామినేర్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, విఎంసి సూపరిండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు

## విలువలే ఆభరణాలు

మాట్లాడు ఆప్యాయంగా
జీవించు సంతోషంగా
పనికిరాని కార్యాలతో
నష్టపోకు దారుణంగా
ఉండాలి ఆదర్శంగా
ఉండరాదు బద్ధకంగా
ఈ సభ్య సమాజంలోన
మాసలాలోయ్! జాగ్రత్తగా
నింపుకోవాలి విలువలతో
ధరించుకోవాలి మంచితో
సమాధానం కల్గియుండాలి
సాధ్యమైతే అందరితో
పుణ్యమే వెంట వచ్చేది
బ్రతుకుల్లో ఖ్యాతి తెచ్చేది
తెలుసుకొమ్ము ఈ విషయాలు
బాగుంటాయి జీవితాలు




**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# ఉత్తర అమెరికా పెట్టుబడులకు శ్రీసిటీని పరిచయం చేస్తున్న సతీష్ మండువ






**శ్రీసిటీ, సెప్టెంబరు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్‌కు ఉత్తర అమెరికా నుంచి పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఉత్తర అమెరికా పెట్టుబడుల ప్రధాన అనుసంధానకర్త సతీష్ మండువ గురువారం శ్రీసిటీని సందర్శించారు. ఆయన యూఎస్--ఇండియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యుడిగా, ఇంటెల్లిసాఫ్ట్ టెక్నాలజీస్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా కొనసాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌తో సన్నిహిత అనుబంధంతో పాటు ఉత్తర అమెరికా వ్యాపార వర్గాల్లో ఆయనకు విస్తృత పరిచయాలు, అనుభవం ఉన్నాయి. శ్రీసిటీకి చేరుకున్న సతీష్ మండువకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని పెట్టుబడి అవకాశాలను ఉత్తర అమెరికా పారిశ్రామికవేత్తలకు పరిచయం చేయడంలో సతీష్ మండువ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. బహుళజాతి సంస్థల విస్తృత కార్యకలాపాలతో శ్రీసిటీ ప్రత్యేక పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసుకుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో భాగంగా ఉత్తర అమెరికా సంస్థల భాగస్వామ్యాన్ని శ్రీసిటీలో మరింత పెంచేందుకు కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. పర్యటనలో భాగంగా సతీష్ మండువ శ్రీసిటీలోని సమగ్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, దేశీయ--అంతర్జాతీయ సంస్థల కార్యకలాపాలను పరిశీలించారు. ఉత్తర అమెరికా కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించేందుకు శ్రీసిటీ అందిస్తున్న అవకాశాలు, వ్యూహాత్మక అనుకూలతలపై చర్చించారు. శ్రీసిటీని 'మోడల్ ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్'గా అభివృద్ధి చేయడంలో డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి దూరదృష్టి, పట్టుదలను సతీష్ మండువ ప్రశంసించారు. ఎల్‌జీ, క్యారియర్ వంటి ప్రముఖ సంస్థల పెట్టుబడులను శ్రీసిటీకి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ పోషించిన పాత్రను కూడా అభినందించారు. పరిశ్రమ--విద్యా రంగాల సమన్వయంతో శ్రీసిటీలో ఏర్పాటైన విద్యాసంస్థలు విద్యార్థులకు ప్రాయోగిక విద్యతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగే సామర్థ్యాన్ని అందిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్థానిక డైకిన్ పరిశ్రమను సందర్శించి సంస్థ ప్రతినిధులతో పలు అంశాలపై చర్చించారు.

## నందం పద్మావతి మృతి

**అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు..**



**మచిలీపట్నం సెప్టెంబరు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సీనియర్ పాత్రికేయులు, కథ, నవల రచయిత నందం రామారావు ద్వితీయ కుమార్తె నందం పద్మావతి గురువారం అర్ధరాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె మృతి వార్తతో నందం రామారావు కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. ఎంతో ఆప్యాయంగా ఉండే కుటుంబ సభ్యురాలు అకస్మాత్తుగా దూరం కావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు శోకసంద్రంలో మునిగిపోయారు. పద్మావతి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించిన తీరు పలువురిని కలచివేసింది. ఆమె భౌతికకాయాన్ని సందర్శించిన నగరంలోని పలువురు ప్రముఖులు, పాత్రికేయులు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు నందం పద్మకు నివాళులర్పించారు. పద్మావతి అంత్యక్రియలను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అశ్రు నయనాల మధ్య హిందూ సంప్రదాయ పద్ధతిలో దహన సంస్కారాలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, నగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో అంత్యక్రియల్లో పాల్గొని పద్మావతికి తుది వీడ్కోలు పలికారు. ఆమె ఆకస్మిక మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. పద్మావతి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## విశ్వకర్మ జయంతి సందర్భంగా కలెక్టర్ డీకే బాలాజి పుష్పాంజలి.



**మచిలీపట్నం సెప్టెంబరు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో విశ్వకర్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ శిల్పకళ, నిర్మాణ రంగం, సాంకేతిక నైపుణ్యాలతో సమాజ అభివృద్ధికి సేవలందిస్తున్న వృత్తి నిపుణులు, కార్మికులు, శిల్పులు, కళాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంప్రదాయంలో విశ్వకర్మను సృష్టికర్తగా, శిల్పకళకు ఆద్యుడిగా భావిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే శ్రీధర్ రెడ్డి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి రమేష్, కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

## కాచవరం లో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇబ్రహీంపట్నం మండలం కాచవరం గ్రామంలో ప్రధాని మోడీ 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రూరల్ మండల మాజీ అధ్యక్షుడు పయ్యావుల రాము ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో కేక్ కట్ చేసి తమ ప్రియతమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నేడు దేశం అన్ని రంగాల్లో ముందు ఉండడానికి మోడీ నాయకత్వమే కారణమని, ప్రపంచమంతా నేడు భారతదేశ వైపు చూడటానికి ప్రధాన కారణం నరేంద్ర మోడీ ప్రధానిగా ఉండటమేనన్నారు. బిజెపి సారధ్యంలో దేశం మరిన్ని అద్భుతాలు సాధించబోతుందని తెలిపారు. అనంతరం విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గంప సంతల మురుగేష్, కార్యదర్శి గంప సంతలు గణపతి, ఎలుముల ఈశ్వర్, హరిబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

**- అధికారులకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హెచ్చరిక**



**చంద్రగిరి, సెప్టెంబరు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకటమణిప్రసాద్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేదా అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో 'ఎల్ నినో' ప్రభావం, ఎండల తీవ్రతతో పాటు మండలంలోని మౌలిక వసతులు, ప్రజా సమస్యలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమావేశానికి రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణ మంచినీటి సరఫరా, విద్యుత్, వ్యవసాయం, పారిశుధ్యం తదితర శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీల వారీగా సమస్యలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా పరిస్థితి, వీధిలైట్ల నిర్వహణ, మురుగు కాలువల పూడికతీత, పారిశుధ్య నిర్వహణ, ఇతర మౌలిక వసతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలపై కొందరు అధికారులు సరైన సమాచారం ఇవ్వకపోవడం, బాధ్యతారహితంగా సమాధానాలు ఇవ్వడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన ప్రాథమిక సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు, వీధిలైట్లు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో యంపిడిఓ దేవిక, మండల తాసిల్దార్ అమరేశ్వరి, డిపిఓ సుశీల దేవి, డిప్యూటీ ఎంపీడీవో ఐ.ఎన్ షణ్ముగం, చంద్రగిరి పంచాయతీ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, ఈవోపీఆర్డీ, వివిధ ప్రభుత్వ శాఖల మండల అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరుగకుండా పించన్ల దరఖాస్తు గడువు పొడిగించాలి

**ఏఐవైఎఫ్ నేత లంకా గోవిందరాజులు**




**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 17 :(వార్త ప్రభ ప్రతినిధి)**సామాజిక భద్రతా పించన్లు అర్హులైన ఏ ఒక్క పేదవారికీ దూరం కాకూడదనే మానవతా దృక్పథంతో దరఖాస్తుల సమర్పణ గడువును మరో 10 రోజుల పాటు పొడిగించాలని అఖిల భారత యువజన సమాఖ్య డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) ఎం.లక్ష్మీ నరసింహారావు గారిని కలిసి ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు నేతృత్వంలోని ప్రతినిధి బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ?ఈ సందర్భంగా లంకా గోవిందరాజులు పత్రిక ప్రకటన విడుదల చేస్తూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల తరువాత వివిధ వర్గాల వారికి ఇచ్చే సామాజిక పెన్షన్లకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన సాధారణ సామాజిక పించన్లతో కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీ మేరకు పాటు, 50 సంవత్సరాలు దాటిన మత్స్యకారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఇతర ప్రత్యేక వర్గాలకు పించన్లు మంజూరు చేసేందుకు లబ్ధిదారులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. అయితే, దరఖాస్తులకు ఈనెల 18వ తేదీని చివరి గడువుగా నిర్ణయించగా, గత 12 రోజుల వ్యవధిలోనే కృష్ణాష్టమి, వినాయక చవితి వంటి వరుస పండుగలు, రెండో శనివారం, ఆదివారాలు రావడంతో సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలకు వరుస సెలవులు వచ్చాయని గుర్తుచేశారు. ?సెలవుల కారణంగా కుల, ఆదాయ తదితర ధృవీకరణ పత్రాలు పొందడంలో తీవ్ర జాప్యం జరిగిందని తెలిపారు. సమయం చాలా తక్కువగా ఉండటంతో వయోవృద్ధులు, దివ్యాంగులు, వితంతులు మరియు 50 ఏళ్లు దాటిన లబ్ధిదారులు సచివాలయాల వద్ద తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అవసరమైన పత్రాలు అందక వేలాది మంది అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారని వివరించారు. ?ప్రభుత్వం సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేర్చాలనే మంచి సంకల్పంతో ఉన్నందున, ఈ ఆచరణాత్మకమైన ఇబ్బందిని గుర్తించి గడువును పొడిగిస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కావున అర్హులైన ప్రతి పేదవారికీ ఆర్థిక భరోసా కల్పించే పింఛన్ అందుబాటులోకి వచ్చేలా దరఖాస్తు సమయానికి మరో 10 రోజులు అదనపు గడువు ఇవ్వాలని అఖిల భారత యువజన సమాఖ్య విజయవాడ నగర సమితి తరఫున గురువారం డిఆర్ఓ ద్వారా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలియజేసారు. ?ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ నాయకులు సింగంశెట్టి మోహన ప్రసాద్, శీరం రవికుమార్, జి. షైని, ఎన్.వెంకటేశ్వరులు (వెంకీ) తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిలో శ్రీ కొండలమ్మ ఆలయ అభివృద్ధి అమోఘం...



**గుడ్లవల్లేరు:సెప్టెంబరు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏడాది కాలంలోనే ఆ దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, ధర్మకర్తలు మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థాన అభివద్ధిని అమోఘంగా చేశారని ఆ ఆలయ ఈఓ ఆకుల కొండలరావు తెలిపారు. చైర్మన్ మోహన్ పాలకవర్గం ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం ఆలయాభివద్ధిపై ఆయన విలేకరులతో మాట్లాడారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహాయ సహకారాలతో షాపింగ్ కాంప్లెక్స్ 2లో 14 షాపులతో , షాపింగ్ కాంప్లెక్స్ 3లో 8 షాపులతో నిర్మాణం నిర్మించినట్లు చైర్మన్ మోహన్ తెలిపారు. జల ప్రసాదానికి షెడ్డు దాతల సహాయ సహకారాలతో నిర్మాణాలు, తన సొంత సొమ్ముతో రావి చెట్టు చుట్టూ చపటా నిర్మాణం చేసినట్లు పేర్కొన్నారు. కాళ్లు, చేతులు శుభ్రపరచుకోవడానికి కుళాయిల ఏర్పాటు, రూ.కోటితో దేవస్థానం మరియు సిజిఎఫ్ నిధులతో కాలక్షేప మండపం నిర్మాణం జరుగుతుందన్నారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ వారిచే రూ.15లక్షలతో ఆడవారికి మరియు మగవారికి మరుగుదొడ్లు నిర్మాణం జరుగుతున్నాయని చెప్పారు. ప్రతి శుక్రవారం కూడా వందలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాముచే ఆరంభించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ధర్మకర్తలు తూము రాజ్యలక్ష్మి, గుడ్లవల్లేటి వాణి, ముగం ఆంజనేయులు, కళ్లేపల్లి సుగుణ శేఖర్, మన్నెం వీర నాగేంద్ర రావు, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామల దేవి, నూతలపాటి లక్ష్మీ పావని, ఊస్తేల కోటేశ్వరమ్మ, వీర వెంకట నాగ లీలా శేఖర్, పెన్నేరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జయంతోత్సవం



**బాపట్ల, సెప్టెంబరు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రధాని మోడీజీ పుట్టినరోజును పురస్కరించుకొని నగరం హాస్పిటల్ మరియు ప్రభుత్వ హాస్పిటల్ పండ్లు బ్రెడ్, స్వీట్స్ పంచటం జరిగినది. మండల కన్వీనర్ నగరం శెట్టిపల్లి శ్రీనివాస్, జిల్లా ఎగ్జిక్యూటివ్ అంకెమనాభరావు జిల్లా వైస్ ప్రెసిడెంట్ సునీత జక్కా శ్రీనివాస్ యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి బాపట్ల మరియు కార్యకర్తలు విరివిగా పాల్గొనడం జరిగినది.

## ప్రధాన మోడీ జయంతోత్సవ సందర్భంగా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి రక్త దానం



**శేరిలింగంపల్లి,సెప్టెంబరు 17 (వార్తాప్రభ):**ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగబద్ధ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి రక్తదానం చేశారు. మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని గంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల రోజులపాటు నిర్వహించే సేవా సంకల్ప్ అభియాన్‌లో రక్తదానం, స్వచ్ఛత కార్యక్రమాలు, మొక్కల నాటడం, విద్యార్థులకు చిత్రలేఖన, ఉపన్యాస పోటీలు తదితర సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. యువత పెద్ద సంఖ్యలో సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థుల్లో పొదుపు అలవాటు పెంపొందించాలి.



**మచిలీపట్నం సెప్టెంబరు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లాలో పదేళ్లు పైబడిన ప్రతి విద్యార్థిలో చిన్ననాటి నుంచే పొదుపు అలవాటును పెంపొందించడంతో పాటు ఆర్థిక వ్యవహారాలపై అవగాహన కల్పించేందుకు తపాలా శాఖ మచిలీపట్నం డివిజన్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. మచిలీపట్నంలోని సీపీఎం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కృష్ణా జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డీకే బాలాజీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు తపాలా పొదుపు ఖాతాల పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు, మచిలీపట్నం డివిజన్ తపాలా కార్యాలయాల సూపరింటెండెంట్ బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల పేర్లపై తపాలా పొదుపు ఖాతాలను ప్రారంభించి, వాటికి సంబంధించిన పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. చిన్న వయస్సు నుంచే క్రమబద్ధమైన పొదుపు అలవాటును పెంపొందించడం ద్వారా విద్యార్థుల్లో ఆర్థిక క్రమశిక్షణతో పాటు డబ్బు నిర్వహణపై ప్రాథమిక అవగాహన పెరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ఆర్థిక వ్యవహారాలపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు. చిన్న వయస్సులోనే పొదుపు ప్రాధాన్యతను తెలియజేయడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే ఆర్థిక అవసరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా విద్యార్థులను సన్నద్ధం చేయవచ్చని పేర్కొన్నారు. కృష్ణా జిల్లాలోని మరిన్ని పాఠశాలల్లోనూ విద్యార్థులకు పొదుపు ప్రాధాన్యత, ఆర్థిక వ్యవహారాలపై అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## 22 ఏళ్లుగా సేవా ప్రస్థానం.. మోదీ జన్మదినాన మరో అడుగు

**- కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మోదీ జన్మదిన వేడుకలు**



**తిరుపతి, సెప్టెంబరు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలు తిరుపతి గాంధీ రోడ్డులోని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జి. భాను ప్రకాష్ రెడ్డి, తిరుపతి జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ సామంచి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాల్లో భాగంగా సుమారు 1,000 మంది పేద, నిరుపేదలకు అన్నదానం, వస్త్రదానం చేపట్టారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అన్నం, వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.సి. రాయులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. నరేంద్ర మోదీ గారు గుజరాత్ ముఖ్యమంత్రిగా, అనంతరం ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ గత 22 సంవత్సరాలుగా నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. జి. భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. డాక్టర్ పి.సి. రాయులు నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ, వికసిత్ భారత్ లక్ష్యంతో దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రధానమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. తిరుపతిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రెడ్డి, శివన్న, రాజేంద్ర ప్రసాద్, షాబుద్దీన్, మునిరత్నం నాయుడు, గోవిందరాజ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ట్రస్ట్ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో షటిల్ బస్సు సర్వీసులు ప్రారంభం




**తిరుపతి ,సెప్టెంబరు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ ఆధ్వర్యంలో శ్రీసిటీలో అంతర్గత ఉచిత షటిల్ బస్సు సర్వీసులను ప్రారంభించారు. గురువారం ఉదయం జీరో పాయింట్ వద్ద ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ భరత్ రెడ్డి జెండా ఊపి సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశ్రమలతో పాటు ఈ ప్రాంత నివాసితుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పనిదినాలలో ప్రతి 45 నిమిషాలకు పారిశ్రామికవాడలోని వివిధ ముఖ్య ప్రాంతాలను అనుసంధానిస్తూ బస్సులు రాకపోకలు సాగిస్తాయన్నారు. చెల్లుబాటు అయ్యే ఏదైనా ఫొటో గుర్తింపు కార్డు చూపించి షటిల్ సేవలను వినియోగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. శ్రీసిటీలో సామాజిక మౌళిక వసతులను బలోపేతం చేయడంలో ఇదో మరో ముందడుగుగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. పారిశ్రామికవాడలో పర్యావరణహిత, సౌకర్యవంతమైన రవాణా సదుపాయం అందించడం ద్వారా ఉద్యోగులు, విద్యార్థులు, సందర్శకులు, పరిసర గ్రామాల ప్రజలకు ఇది ప్రయోజనం చేకూరుస్తుందన్నారు.

# మహానగర్, ఎంఎన్ రెడ్డి నగర్‌లలో ఘనంగా గణేష్ పూజలు

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలు వడ్డించిన నాయకులు**

**విశేష సంఖ్యలో పాల్గొన్న కాలనీవాసులు, భక్తులు**





**జీడిమెట్ల, సెప్టెంబర్ 17, (వార్తాప్రభ) :** వినాయక నవరాత్రుల సందర్భంగా జీడిమెట్ల పరిధిలోని మహానగర్, ఎంఎన్ రెడ్డి నగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదాన వితరణ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ 132 డివిజన్ జనరల్ సెక్రటరీ కుంట సిద్దిరాములు ముఖ్య అతిథిగా పాల్గొని విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. మహానగర్‌లో కొలువుదీరిన గణేష్ మండపాన్ని సందర్శించిన కుంట సిద్దిరాములు, రుక్మిణి ఎస్టేట్ ప్రెసిడెంట్ అప్పల శేఖర్, పోగు సమ్మయ్య నేత, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, మహానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమార్, నర్సింగరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఎంఎన్ రెడ్డి నగర్‌లో గోవర్ధన్ రెడ్డి ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద పూజలు నిర్వహించి, భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గోవర్ధన్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుంట సిద్దిరాములు, పోగు సమ్మయ్య నేత, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, అప్పల శేఖర్ స్వయంగా భక్తులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ ప్రతినిధులు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడీ జన్మదినం సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కొండపల్లిలో ఆయన అభిమానులు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఫెర్రీ పవిత్ర సంగమం వద్ద నివసిస్తున్న 30 సంచార కుటుంబాలకు నిత్యావసర సరుకులైన బియ్యం, కూరగాయలు, అలాగే చిన్నపిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. సమాజంలోని అవసరమైన కుటుంబాలకు అండగా నిలవడం, సేవా భావాన్ని చాటడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఉప్పల వెంకట రమణ కుమార్, ఈర్ల పరమేష్, రావిరాల శివప్రసాద్, బి. జగదీష్, బత్తుల నాగ శ్రీను, ఈర్ల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):** పెరిగిన నిత్యవసర వస్తువుల , పాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ కొండపల్లి 13వ వార్డు వెంకటేశ్వర థియేటర్ సెంటర్ వద్ద సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎస్ కె బాషా ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం మహేష్ మాట్లాడుతూ పెరిగిన పాల ధరలు తగ్గించాలని ప్రజలపై ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకి ఏమి తినేలా – కోనేలా లేదని, ప్రజలపై పెరిగిన భారాలు తగ్గించాలని మరో పాల ధరలు నెలలోనే 4/– రూ పెరగటం ప్రజలను ముఖ్యం గా సామాన్యులకు తీవ్ర ప్రభావం ఖర్చుల రూపం ఉంటుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు పాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్ కే భాషా, సిఐటియు నాయకులు ఎన్ బాబ్జీ ,ఐద్వా నాయకులు నవీన, స్థానిక మహిళలు బాజీ బి, లత తూమాటి లక్ష్మి ,మస్తాన్ బి, పర్వీన్, మౌనిక, మౌలాభి, నాగుల్ బి, త్రివేణి రెహానా, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంప్



**తిరువూరు:సెప్టెంబరు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైద్యారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో గురువారం సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల నిస్వార్థ సేవా సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది జలుబు దగ్గు జ్వరంతో బాధపడుతున్న రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు ఉచిత మెడికల్ క్యాంప్ కొనసాగుతుందని హెల్త్ సూపర్వైజర్ కే రవి హెల్త్ విజిటర్ శ్యామల తెలిపారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఎన్ఎం లు, హెల్త్ సెక్రటరీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# యువత చైతన్యమే ప్రగతికి చోదకశక్తి

**క్వాంటం టెక్నాలజీ, ఏఐ యుగంలో యువతకు అపార అవకాశాలు**

**ఉద్యోగార్థుల నుంచి ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలి: ఎంపీ కేశినేని శివనాథ్**





**విజయవాడ పశ్చిమ సెప్టెంబరు 17:(వార్త ప్రభ ప్రతినిధి)**క్వాంటం టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చుతున్న నేపథ్యంలో యువతలోని మేధాశక్తిని సద్వినియోగం చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. యువతలో చైతన్యం, నైపుణ్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఉద్యోగార్థులుగా ఉన్న యువతను భవిష్యత్తులో ఉద్యోగాలను సృష్టించే పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు.కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో గురువారం నిర్వహించిన 'యువతతో ముఖాముఖి' కార్యక్రమంలో ఆయన విద్యార్థులతో నేరుగా సంభాషించారు. విద్య, ఉపాధి, సాంకేతిక రంగం, క్రీడలు, పారిశ్రామిక అవకాశాలు తదితర అంశాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని శివనాథ్ పేర్కొన్నారు. వేలాది ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియను ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా చేపడుతున్నప్పటికీ, దీనిపై కొన్ని రాజకీయ పక్షాలు చేస్తున్న విమర్శలు వాస్తవాలను పూర్తిగా అర్థం చేసుకోకపోవడం వల్లేనని ఆయన వ్యాఖ్యానించారు. మరో మూడు డీఎస్సీల నిర్వహణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని పేర్కొంటూ, యువత ఎలాంటి అపోహలకు లోనుకాకుండా పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు.

**క్వాంటం హబ్‌గా అమరావతి** అత్యాధునిక సాంకేతిక రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను ముందంజలో నిలిపేందుకు అమరావతి ప్రాంతాన్ని క్వాంటం హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎంపీ వివరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల వనరులు, అవసరాలు, మానవ వనరుల లభ్యతను పరిగణనలోకి తీసుకుని ప్రాంతీయ సమతుల్యతతో పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కోసం ముంబై, చెన్నై, బెంగళూరు వంటి నగరాల వైపు యువత వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, భవిష్యత్తులో రాష్ట్రంలోనే ముఖ్యంగా అమరావతి ప్రాంతంలో సాంకేతిక, సాఫ్ట్‌వేర్ రంగాల్లో ఉపాధి అవకాశాలు విస్తరించేలా అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు.

**క్రీడలకూ సముచిత ప్రాధాన్యం** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యత ఇవ్వాలని శివనాథ్ సూచించారు. అత్యుత్తమ క్రీడా ప్రతిభను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ నియామక నిబంధనలు ఉన్నాయని, వాటి ప్రకారమే నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. డీఎస్సీ నియామకాలపై వచ్చిన విమర్శల నేపథ్యంలో అధికారులు నిబంధనలను వివరించినప్పటికీ, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా విమర్శలు చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు.

**30 కళాశాలల్లో యువతతో ముఖాముఖి**యువత సమస్యలు, ఆకాంక్షలు, ఆలోచనలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు త్వరలో సుమారు 30 కళాశాలలను సందర్శించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. యువతతో నిరంతర సంభాషణ ద్వారా వారి అవసరాలను తెలుసుకుని, విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక రంగాల్లో అవకాశాలను విస్తరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. వేంకటేశ్వరరావు, డాక్టర్ కె. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన వీర్నాల ఫౌండేషన్ అధినేత బాలాజీ జన్మదిన వేడుకలు





**మచిలీపట్నం / గూడూరు:సెప్టెంబరు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గూడూరు మండలం కోకా నారాయణపాలెం గ్రామంలో వీర్నాల ఫౌండేషన్ అధినేత వీర్నాల బాలాజీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన మహోత్సవానికి వివిధ పార్టీల నాయకులు, వీర్నాల అభిమానులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను తిలకించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామంలో వెలసిన సీతారామ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తుల నడుమ భారీ కేక్ కటింగ్ చేసి, గజమాలతో బాలాజీ గారిని ఘనంగా సత్కరించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తదుపరి ఏర్పాటు చేసిన వేదికపై నాయకులు, అభిమానులు బాలాజీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామప్రజలకు విందు భోజనంఏర్పాటు చేసి ,ఆడపడుచులకు చీరలు పంచి పెట్టినారు. 13వతేదీన ఐ టెస్టులు చేయించుకున్న వారికి కళ్ళజోళ్ళు ఇచ్చారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

## -మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నే ధనయ్య.

**కంకిపాడు సెప్టెంబరు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కంకిపాడు -- పెనమలూరు మార్కెట్ యార్డ్ పరిధిలో పారదర్శక పాలన, రైతులకు మెరుగైన సేవలందించడమే తమ ప్రథమ కర్తవ్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నే ధనరామ కోటేశ్వరరావు స్పష్టం చేశారు. మార్కెట్ యార్డ్ పరిధిలోని చెక్‌పోస్టుల తనిఖీ మరియు రాబోయే ధాన్యం కొనుగోలు సీజన్ సన్నద్ధతపై ఏఎంసీ చైర్మన్ అన్నే దనయ్య ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సిబ్బంది పనితీరును మెరుగుపరిచేందుకు, విధుల్లో జవాబుదారీతనం పెంచేందుకు సమయంతో సంబంధం లేకుండా రాత్రివేళల్లోనూ చెక్‌పోస్టులను నిరంతరం తనిఖీ చేస్తున్నామన్నారు. ఈడుపుగల్లు చెక్‌పోస్టును ఇప్పటికే పునర్నిర్మించి సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాం. నెప్పల్లి చెక్‌పోస్టు వద్ద కూడా ఉన్నతాధికారుల అనుమతితో కంటైనర్ లేదా శాశ్వత భవన నిర్మాణం చేపట్టామని తెలిపారు. ధాన్యం కొనుగోలు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులతో సమావేశమై వారి సమస్యలు, సూచనలను నేరుగా తెలుసుకున్నామన్నారు. ప్రస్తుతం యాప్ ద్వారా ఎకరానికి 2 బస్తాలు ఇస్తుండగా, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులకు అదనంగా మరో బస్తా యూరియా అందించేలా ఉన్నతాధికారులతో చర్చిస్తున్నామని తెలిపారు. ఆర్బీకేల వద్ద నమోదైన



ధాన్యం రీడింగ్‌నే రైస్ మిల్లులకు చేరేంతవరకు ప్రామాణిక రికార్డుగా ఉంచాలన్న రైతుల వినతిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. కొనుగోలు సమయంలో ఎలాంటి కొరత లేకుండా సరిపడా గన్నీ బ్యాగులు, ధాన్యం తరలింపునకు రవాణా వాహనాల కొరత రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. రైతులు లేవనెత్తిన ప్రతి అంశాన్ని తహశీల్దార్, జాయింట్ కలెక్టర్ మరియు పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అన్నదాతలకు పూర్తి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

# వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల.

**కంకిపాడు సెప్టెంబర్ (వార్త ప్రభ, ప్రతినిధి)**కంకిపాడు మండలంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ నాయకులు తుమ్మల చంద్రశేఖర్ (బుడ్డి) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అనధికార నిర్మాణాలపై ముమ్మరంగా ఎన్ఫోర్స్మెంట్ చర్యలు



**శేరిలింగంపల్లి,సెప్టెంబరు 17 (వార్తాప్రభ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు ముమ్మరం చేశారు. మూడు జోన్లలో అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి 15 అనధికార నిర్మాణాలను గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 16 నిర్మాణాలను కూల్చివేయడంతోపాటు 3 నోటీసులు జారీ చేశారు. కూల్చివేతల్లో శేరిలింగంపల్లి జోన్‌లో 5, కూకట్‌పల్లి జోన్‌లో 4, కుత్బుల్లాపూర్ జోన్‌లో 7 నిర్మాణాలు ఉన్నాయి. అనధికార నిర్మాణాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని సీఎంసీ కమిషనర్ అధికారులను ఆదేశించారు. మూడు జోన్లలో తనిఖీలు,ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 200 గజాల స్థలం**

**కేటాయిస్తాం :: కార్పొరేటర్ కొలుకుల జగన్ హామీ**

**సృష్టి నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎనలేనిదని కొనియాడిన పూజలు**



**జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 17, (వార్తాప్రభ) :** జగద్గిరిగుట్ట పరిధిలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక విశ్వకర్మ, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ప్రభు చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా కొలుకుల జగన్ విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సృష్టి నిర్మాణంలోనూ, సమాజ అభివృద్ధిలోనూ విశ్వకర్మల నైపుణ్యం, పాత్ర ఎనలేనివని కొనియాడారు. స్వర్ణకార సంఘం భవన నిర్మాణం, ఇతర కార్యకలాపాల కోసం స్థానిక ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు 200 గజాల స్థలాన్ని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. సంఘం ఉన్నతికి, సభ్యుల సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ప్రభు చారితో పాటు ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ చారి, శ్రీనివాస్ చారి, లకోజు శివ సాయి, సత్తిబాబు, చందు, రాఘవేంద్రం, సంఘం ప్రతినిధులు, స్వర్ణకారులు, స్థానిక విశ్వకర్మ కులబాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

**ఘనంగా నివాళులర్పించిన పార్టీ శ్రేణులు, నాయకులు**



**మేడ్చల్--మల్కాజిగిరి, సెప్టెంబర్ 17, (వార్తాప్రభ) :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కార్యాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అణచివేత నుంచి తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించిన చారిత్రక దినం సెప్టెంబర్ 17 అని పేర్కొన్నారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడానికి అసువులు బాసిన పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ సమగ్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, పోగు సమ్మయ్య నేత, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డిలతో పాటు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని వివిధ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్‌గా కారుకొండ రమేష్



**ఆగిరిపల్లి, సెప్టెంబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండల వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్‌గా కారుకొండ రమేష్‌ను పార్టీ ఎంపిక చేసింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సోషల్ మీడియా కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించిన మాజీ ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు, చంటి నాయన, ఆగిరిపల్లి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బెజవాడ రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, సోషల్ మీడియా వేదికగా పార్టీ కార్యక్రమాలు, విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని మరింత పటిష్టం చేసేందుకు సమన్వయంతో కార్యాచరణ చేపడతామని రమేష్ పేర్కొన్నారు.

# మహేష్ బాబుతో కొనసాగనున్న డాలర్ బిగ్ బాస్ ప్రయాణం



**విజయవాడ, సెప్టెంబరు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి):** దేశీయ హోసియరీ దిగ్గజం డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తన డాలర్ బిగ్బాస్ బ్రాండ్కు దక్షిణాది అంబాసిడర్గా సూపర్ స్టార్ మహేష్ బాబుతో భాగస్వామ్యాన్ని పొడిగించింది. 2024లో దక్షిణాదిలోకి ప్రవేశించిన తమ ఉత్పత్తులకు విశేష ఆదరణ లభించడంలో మహేష్ బాబు అనుబంధం ఎంతో ఉపయోగపడిందని ఎండి వినోద్ కుమార్ గుప్తా తెలిపారు. త్వరలో మహేష్ బాబు డైనమిక్ లుక్లో కనిపించే సరికొత్త టీవీ ప్రకటన చిత్రీకరణ ప్రారంభమవుతుందని, ఇది ధృడత్వం, నమ్మకం, స్టైల్ను ప్రతిబింబిస్తుందన్నారు.

## నాలుగో రోజుకు చేరుకున్న గణపతి నవరాత్రి మహోత్సవాలు

● శ్రీ వీర గణపతి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారు..



**గుడివాడ,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** పట్టణంలో ప్రసిద్ధిగాంచిన మెయిన్ రోడ్డు లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్ర మహోత్సవాలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. శ్రీ వీర గణపతి అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారికి వేద పండితులు విశేష పూజలు చేశారు. ఉత్సవాల ఐదో రోజు శుక్రవారం శ్రీ పంచముఖ గణపతి అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారని ఆలయ కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు లు తెలిపారు. సాయంత్రం కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఉత్సవ వేడుకల్లో కమిటీ సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, ముళ్ళపూడి రమణమూర్తి, విక్కుర్తి పోతురాజు, వీరమాచినేని శైలజ, చాపరాల విజయలక్ష్మి, సోమపల్లి శారద, గొంతుపల్లి కనకదుర్గ, గణపతి శాస్త్రి, దేవస్థాన సిబ్బంది నారాయణ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ బాల గణపతి ఆలయం లో లక్ష్మీ గణపతి హోమ పూజలు..

● పాల్గొనాల్సిందిగా ఎమ్మెల్యే వెనిగండ్ల రామును ఆహ్వానించిన కమిటీ పెద్దలు..



**గుడివాడ,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీరాంపురం వంతెన వద్ద వేంచేసి ఉన్న శ్రీ బాల గణపతి ఆలయంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా నేడు 18వ తేదీ శుక్రవారం ఆలయ ప్రాంగణంలో లోకకళ్యాణార్థం సామూహిక లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పోన్నా మల్లేశ్వరరావు, తిప్ప కోటేశ్వరరావు లు తెలిపారు. పూజల్లో పాల్గొన భక్తులు ఆలయం వద్ద లేదా +91 96403 62233, +91 83096 56385 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు. హోమ పూజల్లో పాల్గొనాల్సిందిగా ఆలయ కమిటీ పెద్దలు గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రామును కమిటీ పెద్దలు ఆహ్వానించారు. అందరి మంచి కోసం నిర్వహిస్తున్న పూజల్లో పాల్గొంటానని కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే రాము సానుకూలంగా స్పందించారు.

## విశ్వభారతి విద్యార్థుల ప్రతిభ



**గుడివాడ,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** పట్టణము నందు జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ (జె.సి.ఐ) వారి ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన స్పెల్ బీ కాంపిటేషన్ లో 14 పాఠశాలల నుండి సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలకు విశ్వభారతి ఉన్నత పాఠశాల విద్యార్థులైన డి. అనన్య, యమ్. వెన్నీ వర్షిత లు కైవసం చేసుకున్నారు. చక్కని ప్రతిభను చూపి బహుమతులు పొందిన విద్యార్థులను విశ్వభారతి వ్యవస్థాపకులు పొట్లూరి శ్రీమన్నారాయణ అభినందించారు.

## శ్రీ శ్రీ శ్రీ రుక్మిణి సత్య భామ ఆలయంలో వినాయక నవరాత్రులు....



**పెనుగంచిప్రోలు,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** "ఓం నమో భగవతే వాసుదేవాయ" మన గుడి.. పెనుగంచిప్రోలు లో ఉన్న శ్రీశ్రీశ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో వినాయక సమితి నవరాత్రులు నాల్గో రోజు కూడ ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. శ్రీపరాంకుశం బాలకృష్ణమాచార్యుల వారి ఆధ్వర్యంలో వి.జీ.ఎస్.టీమ్ నిర్వహణలో ఘనంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలునిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాని చైర్మ న్ కొమరగిరి రఘు రామారావు దగ్గర ఉండి భక్తులకు ఇబ్బంది లేకుండా పర్యవేక్షణ చేస్తున్నారు..

## మూడవ వార్డు పోటీకి సిద్ధమవుతున్న ఇద్దరు మిత్రులు



**విస్సన్నపేట,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో విస్సన్నపేట మూడవ వార్డుకు సంబంధించి బీసీ జనరల్ అయితే తమ కుటుంబాలలో పోటీకి నిలిపేందుకు ఇద్దరు మిత్రులు లకుం పవన్ కుమార్, పోతురాజు గోపిలు పతకరచన చేస్తున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం అందుతుంది.

# గుడివాడలో ఘనంగా ప్రధాని మోడీ 76వ జన్మదిన వేడుకలు

● ఘనంగా ప్రధాని మోడీ 76వ జన్మదిన వేడుకలు.. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాని మోడీ ప్రజా జీవితంలో 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా, విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని బీజేపీ మరియు యువమోర్చా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ ఎస్‌డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఏపీ ఆక్వా కార్పొరేషన్ డైరెక్టర్ గుత్తికొండ శ్రీ రాజబాబు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాము స్వయంగా భోజనం వడ్డించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన యువమోర్చా నాయకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ ప్రధాని మోడీ సహకారంతో విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. ఆయన చొరవతో అమరావతికి పునర్జీవం లభించిందని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు అండగా నిలిచారని, పోలవరం నిర్మాణం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఏపీ ఎస్‌డబ్ల్యూసీ చైర్మన్ రావి, జనసేన ఇన్చార్జి శ్రీకాంత్, బిజెపి నాయకులు మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి కోసం ప్రధాని మోడీ విశ్రాంతి లేకుండా పనిచేస్తున్నారని అన్నారు. మోడీ పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతీయులకు ప్రత్యేక గుర్తింపు లభించిందని, భారతీయులుగా గర్వంగా చెప్పుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. 25 ఏళ్ల ప్రజా జీవితంలో దేశ సేవకు ఆయన అందించిన సేవలను వారు కొనియాడారు. గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, బిజెపి జిల్లా నాయకులు సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), యర్రపోతు అర్జున్, అంగడాల సతీష్, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ జోన్స్ దయానంద్, గుడివాడ బిజెపి టౌన్ అధ్యక్షుడు ఆర్కే, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహనరావు, వేసపోగు ఇమ్మానుయేలు, కంచర్ల సుధాకర్, బిజెపి నాయకులు బోనం గోపిక, లింగం చిట్టిబాబు, టిడిపి నాయకులు రామధేని వేణుబాబు, రెడ్డి షణ్ముఖ, దేవరపల్లి కోటి, కోడూరి ప్రభు, బిజెపి నాయకులు వద్రి నాగరాజు, జి. చక్రధర్, వాసుపల్లి రాంప్రసాద్, యువమోర్చా నాయకులు జి. ఫణి కుమార్, యువమోర్చా అధ్యక్షులు మక్కపాటి సాయి, డి. కుమారి, విజయ్ స్రవంతి, జనసేన నాయకులు దాసరి మహేష్, పలువురు కూటమి నాయకులు, ఏరియా హాస్పిటల్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, అవగాహన ర్యాలీ



**గుడివాడ,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ జూబ్లీ హరిత విజయవాడ, లయన్ చిగురుపాటి మంజువాణి బ్లడ్ బ్యాంక్, వరుణ్ మోటార్స్ గుడివాడ సౌజన్యంతో గురువారం రక్తదాన శిబిరం, అవయవదాన అవగాహన ర్యాలీ, సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం మరియు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వై.సి.పి. ప్రసాద్ హాజరయ్యారు. రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, విజయవాడ లయన్ టి. హరికృష్ణ సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి డీసీలుగా లయన్ ఉప్పలపాటి సతీష్, లయన్ తిరపతి రెడ్డి, లయన్ చంద్రశేఖర్, లయన్ పిల్లారిశెట్టి సతీష్ వ్యవహరించారు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులు కొడాలి వెంకటేశ్వరరావు, చింతా రామకృష్ణ, దండం శివన్నారాయణ, జాస్తి వెంకటరమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ అధ్యక్షుడు లయన్ లఘువరపు శివ సత్యనారాయణ అధ్యక్షతన, కార్యదర్శి లయన్ పెద్దిరెడ్డి శ్రీనివాసరావు, కోశాధికారి శ్రీనివాస్ కాసరనేని ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 20 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలను నిర్వాహకులు అభినందించారు.

## ఏ.ఎన్.ఆర్. డిగ్రీ కళాశాలలో ఉచిత హోమియో మందుల పంపిణీ



**గుడివాడ,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని, డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియోపతి కళాశాల, ఆసుపత్రి, గుడివాడ వారి సహకారంతో అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో విద్యార్థులకు ఉచిత హోమియోపతి మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఋతు సంబంధిత వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలలో భాగంగా ఉచితంగా హోమియోపతి మందులు అందజేశారు. అనంతరం హోమియోపతి వైద్య విధానం, దాని ఉపయోగాలు మరియు ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియోపతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి.వి.ఎన్.ఆర్. జగదీశ్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుజాత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి. నాగేంద్రరావు, పీజీ పరిశోధక విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.

# తిరువూరు మున్సిపాలిటీపై వైసీపీ దృష్టి

–ముందస్తు కార్యాచరణకు మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ శ్రీకారం



**తిరువూరు,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** తిరువూరు మున్సిపాలిటీపై మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇన్‌చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ రాజకీయ కార్యాచరణకు పదును పెడుతున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అధికారిక నోటిఫికేషన్, రిజర్వేషన్లు వెలువడకముందే ఆయన పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహిస్తూ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిస్తున్నట్లు సమాచారం. దాదాపు మూడు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న స్వామిదాస్.. స్థానికంగా పార్టీని మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గతంలో తిరువూరు మున్సిపాలిటీపై వైసీపీ జెండా ఎగురవేసిన నేపథ్యంలో, మరోసారి అదే ఫలితాన్ని సాధించే దిశగా ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలను సమాయత్తం చేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగా స్వామిదాస్ గడపగడపకు వెళ్లి ప్రజలను కలుస్తూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ విధానాలపై తన అభిప్రాయాలను వివరిస్తున్నట్లు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ఆయన ప్రశ్నలు లేవనెత్తుతున్నారని పార్టీ నాయకులు తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని స్వామిదాస్ విమర్శిస్తున్నట్లు వైసీపీ వర్గాలు పేర్కొన్నాయి. గతంలో అమలైన కొన్ని సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని, వాటిని తిరిగి కొనసాగించేందుకు వైసీపీకి ప్రజల మద్దతు అవసరమని ఆయన ప్రజలను కోరుతున్నట్లు తెలిపారు.

## రోటరీ భవన నిర్మాణానికి "కొత్తపల్లి" విరాళం



**గుడివాడ,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** రోటరీ భవన నిర్మాణం కోసం కొత్తపల్లి వెంకటేశ్వరరావు రూ.50 వేల విరాళాన్ని ప్రకటించారు. గుడివాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్లో ఆయన నివాసంలో సమావేశం నిర్వహించారు. కొత్తపల్లి వెంకటేశ్వరరావు జన్మదినం, ఈనెల 19 నుంచి జరగనున్న రోటరీ వారోత్సవాల సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గుళ్లపల్లి కిరణ్ బాబు, కార్యదర్శి గండు నరేష్ మాట్లాడుతూ రోటరీ వారోత్సవాలను జయప్రదం చేయాలని సభ్యులకు పిలుపునిచ్చారు. అనంతరం కొత్తపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకుని రోటరీ భవన నిర్మాణానికి రూ.50 వేల విరాళం అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జి. బాబు శ్రీకర్, యలమంచిలి నాగేశ్వరరావు, ముళ్ళపూడి రమణమూర్తి, యలమంచిలి రెడ్డయ్య చౌదరి, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, కొల్లి శ్రీనివాస్, బలుసు శంకర్రావు, కామినేని రాము, తుమ్మల గోపీచంద్, జాస్తి ఉమామహేశ్వరరావు, సాగిరాజు ఉదయ భాస్కరరాజు, రుద్రరాజు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## చందర్లపాడులో ఈ నెల 18న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం

● నందిగామ నియోజకవర్గ ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలి - జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ



**విజయవాడ,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** "ఒక నెల – ఒక నియోజకవర్గశీ – నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా నందిగామ నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని సెప్టెంబర్ 18వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. చందర్లపాడు తునికిపాటి ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10.00 గంటల నుంచి ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గ పరిధిలోని ప్రజల నుంచి అధికారులు అర్జీలను స్వీకరించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుంచి సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నారని కలెక్టర్ తెలిపారు. నందిగామ నియోజకవర్గ ప్రజలు ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ కోరారు.

## నేడు వావిలాల గోపాలకృష్ణయ్య జయంతి





(నిమ్మరాజు చలపతిరావు)

ఆజన్మాంతం నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు పద్మభూషణ్ "వావిలాల గోపాల కృష్ణయ్య!" ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోశారు. తెలుగునాట మహోన్నత వ్యక్తిగా గుర్తింపు పొందారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి పట్టణంలో పేరిందేవి, నరసింహం దంపతులకు 1906 సెప్టెంబరు 17న గోపాల కృష్ణయ్య జన్మించారు. చిన్న తనం నుంచి స్వాతంత్రోద్యమంలో చురకైన పాత్ర పోషించడంతో పెద్ద చదువులకు విఘాతం కలిగింది. ఆజన్మాంతం బ్రహ్మచారిగా నిరాడంబర జీవితం గడిపిన వావిలాల ఎన్నో ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు. విశాలాంధ్ర ఉద్యమానికి నాయకత్వం వహించారు. భీమవరపు నరసింహారావుతో కలిసి ఇంటింటికీ తిరిగి "స్వరాజ్య భిక్ష" పేరుతో బియ్యం, జొన్నలు సేకరించి కాంగ్రెస్ కార్యకర్తలకు వాటితో భోజన సదుపాయం కల్పించారు. "పలనాడు పుల్లరి" సత్యాగ్రహంలో గార్లపాటి హనుమంతరావు తదితర నాయకులతో కలిసి పాల్గొని జైలు శిక్షను అనుభవించారు. 1925లో సత్తెనపల్లిలో "శారదా నిలయం" పేరుతో గ్రంథాలయాన్ని స్థాపించారు. గ్రంథాలయ ఉద్యమంలో ఆయన కృషి చిరస్మరణీయం. 1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉభయ కమ్యూనిస్టుల మద్దతుతో శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. సత్తెనపల్లి నుంచి వరుసాగా 4 సార్లు శాసన సభ్యునిగా ఎన్నిక కావడం విశేషం. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి వావిలాల కృషి ప్రశంసనీయమైనది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికార భాషా సంఘ అధ్యక్షునిగా నియమితులయ్యారు. తెలుగు అమలుకు ప్రభుత్వం నిధులు, విధులు నిర్ణయించనందుకు బహిరంగంగానే విమర్శించేవారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఉత్తర ప్రత్యుత్తరాలను తెలుగులోనే చేయడానికి విశేషంగా కృషి చేశారు. 1990 నుంచి సంపూర్ణ మద్య నిషేధ ఉద్యమంలో కీలక పాత్రను పోషించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం "కళాప్రపూర్ణ", కేంద్ర ప్రభుత్వం "పద్మభూషణ్" పురస్కారాలను ప్రదానం చేశాయి. శివాజీ, మద్రాసు మంత్రివర్గమా ఎక్కడికి, విశాలాంధ్ర, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ఉద్యమం వంటి 45 గ్రంథాలతో పాటు, ఇంగ్లీషులో 16 గ్రంథాలను రచించారు. 1952లో చైనా, రష్యాలో అంతర్జాతీయ శాంతి సభల్లో భారతదేశ ప్రతినిధిగా పాల్గొన్నారు. చివరి రోజులలో అనారోగ్యానికి గురై పక్షవాతంతో గుంటూరు ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. శ్వాస కోశ సంబంధమైన వ్యాధితో నిమ్స్‌లో కొంతకాలం వైద్యం చేయించుకొన్న ఆయన 2003 ఏప్రిల్ 29న పరమపదించారు. సుదీర్ఘకాలం పాత్రికేయునిగా పనిచేసిన శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య సత్తెనపల్లిలో ఆంధ్ర పత్రిక విలేకరిగా పనిచేస్తూ 1970-78 మధ్యకాలంలో ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా తొలి అధ్యక్షుడిగా కుడా పని చేశారు. యాదృచ్ఛికంగా నేను 1981-91 (ఆంధ్రపత్రిక మూతపడే రోజు ఆఖరి క్షణం వరకు) తెనాలి...ఆపై గుంటూరులో పని చేయడం అటుంచి.... శ్రీ వావిలాల అడుగుపెట్టిన ఏపీయూడబ్ల్యూజే లో గడిచిన 40 ఏళ్లుగా నేను కొనసాగటం.... గుంటూరు జిల్లాలో 1988-2000 మధ్యకాలంలో కన్వీనర్... కార్యదర్శి... అధ్యక్షునిగా పనిచేయటం అదృష్టంగా గర్వకారణం గా భావిస్తూ ఆ మహనీయునికి నివాళులు అర్పిస్తున్నాను

## గుడివాడలో స్పెల్లింగ్ బీ పోటీలు విజయవంతం



**గుడివాడ,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** జేసీఐ గుడివాడ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ స్కూల్ స్పెల్లింగ్ బీ పోటీ ఉపద్రష్ట సత్రంలో ఘనంగా జరిగింది. ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు రోజంతా ఈ కార్యక్రమం సాగింది. 14 పాఠశాలల నుండి 70 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీని మొత్తం 6 రౌండ్లలో నిర్వహించారు. పోటీలో విశ్వభారతి పాఠశాల విద్యార్థులు విజేత మరియు రన్నరప్ స్థానాలను దక్కించుకోగా, విద్యావికాస్, ఏకేటీపీఎంజీ పాఠశాలల నుండి ఒక్కో విద్యార్థి సెకండ్ రన్నరప్‌గా నిలిచారు. జేసీఐ ప్రెసిడెంట్ సలీం నాయకత్వంలో, హెడ్ కోచ్ అరవింద్ పదాల రూపకల్పన, నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. జేసీ రామసుధీర్, జేసీ ఉరిటి రామారావు, జేసీ అన్నం చిన్న వీరస్వామి, జేసీ వంశీ కిరణ్, సాయికృష్ణ బొప్పన, జేసీ మోనిష్ వర్మ, జేసీ ఫెరోజ్, శ్రీమతి వంశీ, సహస్ర తదితరులు కార్యక్రమానికి వెన్నెముకగా నిలిచారు. జేఎఫ్ఎస్ అప్పాజీ, జేఎఫ్ఆర్ వర్మ విద్యార్థులకు ప్రత్యేక ప్రసంగం ఇవ్వగా, జడ్జి, క్యూరేటర్లుగా శ్రీమతి వసంత, హేమలత సేవలందించారు. పాఠశాలలు, విద్యార్థులు, అతిథుల నుండి మంచి స్పందన లభించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## పుట్టి నాగలక్ష్మి కి అక్కినేని -వంశీ జాతీయ పురస్కారం



**గుడివాడ,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** ప్రముఖ రచయిత్రి పుట్టి నాగలక్ష్మి కి అక్కినేని వంశీ జాతీయ పురస్కారం లభించింది. ఈనెల 18వ తేదీ శుక్రవారం నాడు ఈ పుస్కారాన్ని ఆమెకు హైదరాబాదులోని చిక్కడపల్లి కళా సుబ్బారావు కళావేదిక శ్రీ త్యాగరాయ గానసభలో అందజేయనున్నారు. కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి స్టాపుల సేకరణలో (ఫిలాటాలిస్ట్) ప్రసిద్ధిచెందారు. వంశీ ఆర్ట్స్ థియేటర్ వారు లేఖిని తెలుగు రచయిత్రల మహావేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఈ కార్యక్రమం వంశీ రామరాజు అధ్యక్షత వహించనున్నారు.

# జి.కొండూరు మండలంలో కుంటుపడిన గ్రామ సుపరిపాలన

● మండలంలో 22 గ్రామ పంచాయి తీలకు....13 మందే కార్యదర్శులు ● వీరిలో కొందరు రోజులు తరబడి కార్యాలయం మొహమే చూడటం లేదంటున్న గ్రామస్తులు
● ఏ పనీ లేకపోయినా...రోజుల తరబడి మండల పరిషత్ కార్యాలయం లోనే తిష్ట ● గ్రామాలలో పడకేసిన పారిశుధ్యం.....! ●దోమలతో సహవాసం....,సీజనల్ వ్యాధుల బారిన పడుతున్న పల్లె ప్రజలు
● పట్టించుకోని జిల్లా పంచాయతీ అధికారులు ● స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ పథం లకు తూట్లు




వెలగలేరు

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలంలో గ్రామ సుపరిపాలన కుంటుపడింది.ఎక్కడి సమస్యలు అక్కడే తాండవిస్తున్నాయి.గ్రామాల్లో పారిశుధ్య సమస్య తలెత్తడంతో పల్లెల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల బారినపడి ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు.కొన్ని గ్రామాల్లో పారిశుధ్యం పూర్తిగా పడకన పడింది.పారిశుధ్యం,తాగునీటి సరఫరా,వీధిదీపాల నిర్వహణ వంటి అత్యవసర విధులను కార్యదర్శి నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుంది.అయితే గత వారం పది రోజులుగా కొంతమంది కార్యదర్శులు గ్రామ పంచాయతీ కార్యాలయాలకు రావడంలేదని ఆయా గ్రామస్తు లు ఆరోపిస్తున్నారు.వీరిలో చాలామంది కార్యదర్శులు రోజుల తరబడి మండల పరిషత్ కార్యాలయంలోనే తిష్ట వేసుకొని కూర్చుంటున్నా రని, కార్యాలయాలకు రాకపోతే గ్రామంలో సమస్యలు ఎవరు పరిష్కరి స్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మరోవైపు గ్రామ ప్రత్యేక అధికారు లు వారికి కేటాయించిన గ్రామాల వైపు కన్నెత్తి చూడటం లేదని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నా యి.

వివరాలలోకి వెళితే........

**జి.కొండూరు,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతాల పరిపాలనకు మూలస్తంభాలైన గ్రామ పంచాయతీ కార్యదర్శుల కొరత జి.కొండూరు మండలంలో తీవ్ర సమస్యగా మారింది.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పారిశుధ్య నిర్వహణ, పన్నుల వసూళ్లు,గ్రామ రికార్డుల నిర్వహణ, గ్రామసభలు,అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటి కీలక బాధ్యతలు కార్యదర్శులపై ఉండగా, సిబ్బంది కొరత, ఇంచార్జ్ ల పాలనతో గ్రామ సుపరిపాలన కుంటుపడిందని గ్రామాలలో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.ముఖ్యంగా వర్షాకాలం కావడంతో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు.

**22 గ్రామ పంచాయితీలకు....13 మందే కార్యదర్శులు:** జి.కొండూరు మండలంలో మొత్తం 22 గ్రామపంచాయతీలు ఉండగా ప్రస్తుతం కేవలం 13 మంది కార్యదర్శులే విధులు నిర్వహిస్తున్నారు.మిగిలిన 9 గ్రామ పంచాయతీలకు శాశ్వత కార్యదర్శులు లేకపోవడంతో ఒక్కో కార్యదర్శి రెండు నుంచి మూడు గ్రామాలకు అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.ఇంచార్జ్ కార్యదర్శు లు వారికి కేటాయించిన అదనపు గ్రామాలకు రోజుల తరబడి అందుబాటులో ఉండకపోవడం తో చిన్నచిన్న సమస్యల పరిష్కారానికే రోజులు, వారాల తరబడి ప్రజలు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.జి.కొండూరు, గంగినేనిపాలెం, వెల్లటూరు,కోడూరు, కందులపాడు,ఆత్కూరు తెల్లదేవరప్పాడు, మునగపాడు,గుర్రాజుపాలెం గ్రామపంచాయితీ లు ఇంచార్జ్ పాలనతో నడుస్తు న్నాయి.వీటిలో మఖ్యంగా పెద్ద పంచాయితీలు మండల కేంద్రమైన జి.కొండూరు,వెల్లటూరు గ్రామ పంచాయితీలను ఇంచార్జ్ కార్యదర్శులతో నడిపించడం విశేషం.

**గ్రామాలలో పడకేసిన పారిశుద్ధ్యం.....!** కార్యదర్శుల కొరతతో పాటు ముందస్తు ప్రణాళికల లోపం కారణంగా పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇటీవల అడపా దడపా కురుస్తున్న వర్షాలతో పలు గ్రామాల్లో వీధులు, డ్రైనేజిలు మురుగుతో నిండిపోయి దుర్వాసన కొడుతున్నాయని, కనీసం బ్లీచింగ్ పిచికారీ, చెత్త సేకరణ, వీధి లైట్ల నిర్వహణ వంటి పనులు సక్రమంగా జరగడంలేదని ప్రజలు చెబుతున్నారు.దోమల నివారణ చర్యలు చేపట్టడం లేదని కూడా ఆరోపిస్తున్నారు.సీజనల్ వ్యాధుల ముప్పు దృష్ట్యా పారిశుధ్య చర్యలను మరింత పటిష్ఠంగా చేపట్టాలని వారు కోరుతు న్నారు.కొన్ని గ్రామాల్లో కార్యదర్శి, గ్రామ ప్రత్యేక అధికారి మధ్య సమన్వయ లోపం కారణంగా సమస్యలు మరింత పెరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.గ్రామ ప్రత్యేక అధికారులు అన్న మాటే గాని వీరు గ్రామాలలోకి రావడంలేదు.జిల్లా పంచాయతీ అధికారులు కూడా పట్టించుకోవడం లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.దీంతో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర,స్వచ్ఛ పథం లకు తూట్లు పడుతున్నాయని అంటున్నా రు

**కొండెక్కిన మంచినీటి శుద్ధి పరీక్షలు :** గ్రామాలలో ప్రజలకు సరఫరా చేసే త్రాగునీటి నాణ్యతను రెగ్యులర్ టెస్ట్ చేయాలి. కాని ఎక్కడా మంచినీటి శుద్ధి పరీక్షలు చేయడం లేదు.ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు గ్రామ పంచాయతీలకు కొత్త వాటర్ టెస్టింగ్ కిట్లు ఇచ్చామని చెబుతున్నారు.మొత్తం 8 టెస్ట్ లు ఉంటాయని అంటున్నారు.వీటిలో ఫ్లోరైడ్, క్లోరిన్ క్లోరైడ్, ఐరన్,నైట్రేట్,ఆల్ క్లీనిటీ, హార్డ్నెస్,పి హెచ్ టెస్ట్ లు చేయాల్సి ఉంది.కానీ ఏ ఒక్కటీ చేయడం లేదని గ్రామాలలో ప్రజలు చెబుతున్నా రు.గ్రామాల్లో చాలావరకు ఎలాంటి అనుమతు లు లేకుండా నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్ (ఆర్వో ప్లాంట్లు)లలో గానీ గ్రామ పంచాయతీల ఆధీనం లో ఉన్న వాటర్ ట్యాంక్ ల ద్వారా సరఫరా అవుతున్న కృష్ణావాటర్ (త్రాగునీరు) సురక్షితమై నదో లేదో తెలుసుకునేందుకు రెగ్యులర్ గా వాటర్ టెస్ట్ ప్రక్రియ జరగాలి.అది కాస్తా కొండెక్కిందని గ్రామాలలో ప్రజలు చెప్పడం విశేషం.అయితే వాటర్ ట్యాంకులను కూడా ఇన్ టైంలో శుభ్రం చేయడం లేదని ప్రజలు వాపోతు న్నారు.


వెల్లటూరు


జి.కొండూరు శివారు కొత్తూరు

**బ్లీచింగ్ పౌడర్ ఊసే లేదు....** గ్రామాలలో రోజులు, నెలల తరబడి నీరు నిల్వ ఉన్న కుంటలు, మురుగు కాలువలు, డ్రైనేజిలలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం పంచాయతీ అధికారులు ఏనాడో మర్చిపోయారని గ్రామాల్లో ప్రజలు అంటున్నారు.వందల కేజీలు బ్లీచింగ్ కొనుగోలు చేస్తున్నప్పటికీ ఆ బ్లీచింగ్ పౌడర్ ను ఏంచేస్తున్నారో చెప్పాలని ప్రజలుప్ర శ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి జి.కొండూరు మండలంలో గ్రామ సుపరిపాలనను గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కెనడా వేదికపై జిల్లా కీర్తి చాటేందుకు సిద్ధం..

● జిల్లా క్రీడాకారుని అంతర్జాతీయ లక్ష్యానికి పీ4 అండ ● కలెక్టర్ డా. జి.లక్ష్మీశ చొరవతో మార్గదర్శి ద్వారా ఆర్థిక సాయం





**విజయవాడ, సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** కెనడాలో జరగనున్న కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌నకు ఎంపికైన జి.కొండూరు మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన క్రీడాకారుడు సంకు కృపారావు అంతర్జాతీయ వేదికపై మరోసారి పతకం సాధించి ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. అయితే అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను ఆశ్రయించారు. ప్రతిభకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో కలెక్టర్ లక్ష్మీశ వెంటనే స్పందించారు. క్రీడాకారుని ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు, అంతర్జాతీయ వేదికపై దేశం, రాష్ట్రం, జిల్లాకు పేరు తీసుకురావాలనే ఆయన సంకల్పానికి అండగా నిలవాలన్న ఉద్దేశంతో పీ4 ద్వారా సహకారం అందేలా చొరవచూపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పీ4 కార్యక్రమం ద్వారా మార్గదర్శిగా ముందుకు వచ్చిన సెంటిని బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను క్రీడాకారుడికి సహాయం అందించేలా అనుసంధానించారు. ఈ మేరకు సెంటిని బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సమకూర్చిన రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ క్రీడాకారుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రీడాకారుడికి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకొచ్చిన సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే వివిధ జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన కృపారావు కెనడాలో జరగనున్న కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకం సాధించాలనే ఆయన సంకల్పం సాకారం కావాలని, ఆయన విజయంతో ఎన్టీఆర్ జిల్లా పేరు అంతర్జాతీయ క్రీడా వేదికపై మార్మోగాలని కలెక్టర్ లక్ష్మీశ ఆకాంక్షించారు. కార్యక్రమంలో సెంటిని బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జీఎం కె.మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# కుల రాజకీయాలను, దోపిడి రాజకీయాలను, తరిమి కొట్టాలి

● బహుజన ప్రజల నుంచే ముఖ్యమంత్రి ని చేద్దాం ● డాక్టర్ పోతుల నాగరాజు పిలుపు.



**అనంతపురం,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** 2014 రాష్ట్ర విభజన తరువాత బహుజన ప్రజల పరిస్థితి ఆంధ్రప్రదేశ్ లో దయనీయంగా తయారు అయ్యింది. వీరి ఓట్ల తో అధికారం లోకి వచ్చిన పార్టీలు తిరిగి బహుజన ప్రజలను అన్ని విధాలుగా అణచి వేస్తూ, వారి మీద ఆధిపత్యం చెలయిస్తూ, వారి మధ్య చిచ్చు పెడుతూ, వారికి రాజ్యాంగం ఇచ్చిన హక్కులను దక్కకుండ కుట్రలు చేస్తున్నారు. అందుకే బహుజన సమాజం కు అన్ని రంగాలలో అణచి వేత జరుగుతుంది. వీటికి కారణం కేవలం జనాభా లో 3, 4 శాతం ఉన్న కులాలు అధికారం గుప్పిట్లో పెట్టుకొని వారి సామజిక వర్గాల అభివృద్ధి కోసం పాలన చేస్తూ, ఆర్థిక వనరుల మీద, ప్రకృతి వనరుల మీద, పట్టుసాదించారు. దేనికి కారణం బహుజన ప్రజల ఓట్ల తో అధికారం లోకి వచ్చిన తరువాత ఇలా దోపిడికి, అక్రమాలకు రాష్ట్రము లో రాచ బాట వేసుకొని ప్రతి అభివృద్ధి లో కేవలం వారు వారి బంధువులు, వారికి పెట్టుబడులు పెట్టిన వారికీ మాత్రమే ప్రయోజనం పొందే విధంగా పాలనా ఉంది. మరి మెజారిటీ ప్రజలు అయినా బీసీ,ఎస్.ఈ. మైనారిటీ, ఎస్.టి. ప్రజల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. వారికీ అధికారం లో వాటా లేదు, పరిశ్రమలలో వాటా లేదు, ప్రకృతి సంపద లో వాటా లేదు, కార్పొరేట్ రంగంలో వాటా లేదు, మీడియా, సినిమా రంగం ఇలా అన్నిటి మీద పట్టు సాధించిన వీరు రాజ్యాంగం ఇచ్చిన హక్కు ఉచిత విద్యా కానీ వైద్యం కానీ, ఉపాధి కానీ, ఉద్యోగాలు కానీ, అధికారం లో వాటా కానీ దక్క కుండా కుట్ర పూరిత మైన రాజకీయాలు చేస్తున్నారు. అందుకే రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లో సామజిక న్యాయం కోసం, రాజ్యాధికారం కోసం పని చేస్తున్న ప్రతి ఒక్కరిని ఒక వేదిక మీదకు తీసుకొని వచ్చి 2029 ఎన్నికలలో బహుజన ప్రజల ఆత్మగౌరవం కోసం, రాజ్యాధికార సాధనే ధ్యేయంగా ప్రజా సంఘాల, కుల సంఘాల, రాజకీయ పార్టీ ల, సోషల్ మీడియా ప్రతి నిధులను, విద్యా వంతుల ను, ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక,మహిళ నాయకులను ఐక్యం చేసే అజెండా తో డిసెంబర్ లో ఒక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సభ ద్వారా ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యామ్నాయం రాజకీయాలు బహుజన సమాజం నడుపు తుంది. 2029 లో ఆంధ్రప్రదేశ్ లో బహుజన ప్రజల నుంచి ముఖ్యమంత్రి అవుతారని డాక్టర్ పోతుల నాగరాజు తెలిపారు.

# రిజిస్టర్డ్ ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం నిర్వహించాలి

● ప్రతి నెలా సమావేశం నిర్వహించే విధానాన్ని అమలు చేయాలి ● 2019--2024లో దాదాపు 30 సమావేశాలు
--- 10కి పైగా సమావేశాలకు రిజిస్టర్డ్ సంఘాలకు ఆహ్వానం ● నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ డిమాండ్

**విజయవాడ,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యలు, విద్యా విధానాల అమలులో క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకునేందుకు విద్యాశాఖ మంత్రి రాష్ట్రంలోని రిజిస్టర్డ్ ఉపాధ్యాయ సంఘాలను ఆహ్వానించి తక్షణమే సమన్వయ సమావేశం నిర్వహించాలని, ఇకపై ప్రతి నెలా తప్పనిసరిగా రిజిస్టర్డ్ ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం నిర్వహించే విధానాన్ని అమలు చేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ (ఎన్. టి. ఏ.) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాసరావు లు కోరారు. 2019 నుంచి 2024 మధ్యకాలంలో విద్యాశాఖ మంత్రుల స్థాయిలో దాదాపు 30 సమన్వయ సమావేశాలు నిర్వహించగా, వాటిలో 10కి పైగా సమావేశాలకు రిజిస్టర్డ్ ఉపాధ్యాయ సంఘాలను కూడా ఆహ్వానించిన సందర్భాలు ఉన్నాయని వారు తెలిపారు. గతంలో కొనసాగిన ఈ సంప్రదింపుల విధానాన్ని కొనసాగిస్తూ రిజిస్టర్డ్ ఉపాధ్యాయ సంఘాలకు సమన్వయ సమావేశాల్లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు సంబంధించిన సమస్యలు, ప్రభుత్వ విద్యా విధానాల అమలులో ఎదురయ్యే క్షేత్రస్థాయి ఇబ్బందులను నేరుగా విద్యాశాఖ దృష్టికి తీసుకువచ్చేందుకు సంఘాలతో క్రమబద్ధమైన సంప్రదింపులు అవసరమని పేర్కొన్నారు. సమస్యలు పేరుకుపోయిన తర్వాత సమావేశాలు నిర్వహించడం కాకుండా ప్రతి నెలా ఒక నిర్దిష్ట రోజున సమన్వయ సమావేశం నిర్వహించి, గత సమావేశంలో ప్రస్తావించిన అంశాలపై తీసుకున్న చర్యలను సమీక్షించడంతో పాటు కొత్త సమస్యలు, సూచనలపై చర్చించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎన్.టి.ఏ.కోరింది. రిజిస్టర్డ్ ఉపాధ్యాయ సంఘాలకు ఆహ్వానం కల్పించడం, నెలవారీ సమన్వయ సమావేశాలను క్రమబద్ధంగా నిర్వహించడం ద్వారా ప్రభుత్వం--విద్యాశాఖ--ఉపాధ్యాయుల మధ్య సమన్వయం మరింత బలోపేతం అవుతుందని ఎన్.టి ఏ.నాయకులు పేర్కొన్నారు.

# "ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం" సందర్భంగా ర్యాలీ,ప్రతిజ్ఞ



**కాకినాడ,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** "ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం" 17 సెప్టెంబర్2026 నిర్వహించడం లో బాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.కె.అనిత ఆద్వర్యంలో ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుచూ 2026 సంవత్సరపు థీమ్ " అసాంక్రమిక వ్యాధులకు సురక్షితమైన వైద్యం" అనే అంశాన్ని ప్రధాన ఇతివృత్తంగా తీసుకున్నారు. "జీవితాంతం సురక్షితమైన వైద్యం" నినాదం అని తెలియజేసారు. గుండె జబ్బులు, పక్షవాతం, మధుమేహం, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి అసాంక్రమిక వ్యాధులు దీర్ఘకాలికంగా చికిత్స, పర్యవేక్షణ అవసరమయ్యే వ్యాధులు. ఇటువంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి వ్యాధి నివారణ, స్క్రీనింగ్, వ్యాధి నిర్ధారణ, చికిత్స, దీర్ఘకాలిక నిర్వహణ, పునరావాసం మరియు పాలియేటివ్ కేర్ వంటి వివిధ దశల్లో నిరంతర ఆరోగ్య సేవలు అవసరం అవుతాయి. అందువల్ల ప్రతి దశలో రోగి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం అత్యంత అవసరం అని, సురక్షితమైన ఎన్సీడీ సేవల కోసం సరైన సమయంలో వ్యాధి నిర్ధారణ, మందుల భద్రత, చికిత్సలో సమన్వయం, రోగి మరియు కుటుంబ సభ్యులకు సరైన ఆరోగ్య అవగాహన, వైద్య సిబ్బందితో సమర్థవంతమైన సమాచార మార్పిడి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. రోగులు కూడా తమ ఆరోగ్య సంరక్షణలో చురుకైన భాగస్వాములుగా ఉండాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయి నుంచి ప్రభుత్వ వైద్య కళాశాలలు, జిల్లా ఆసుపత్రుల వరకు ఎన్సీడీ సేవలను మరింత సమర్థవంతంగా, సురక్షితంగా మరియు సమన్వయంతో అందించేందుకు ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది అని, రోగి భద్రతను ప్రతి ఆరోగ్య సేవలో అంతర్భాగంగా చేయడం ద్వారా నివారించగల హానిని తగ్గించి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించవచ్చు అని తెలియజేసారు. "సురక్షితమైన వైద్యం -- మెరుగైన ఆరోగ్యం -- సురక్షితమైన జీవితం" అనే సందేశంతో ప్రజలు, రోగులు, కుటుంబ సభ్యులు మరియు ఆరోగ్య సిబ్బంది సమిష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్.ఎ.టి.ఒ. డా.యస్.చలమయ్య, ఎన్.సి.డి. ప్రోగ్రాం అధికారి డా.వి.అరుణ, డా.జి.లక్ష్మి, డా.కృష్ణ వాసన్, డిప్యూటీ డెమో కె.కృష్ణ ప్రసాద్ కార్యాలయ సిబ్బంది, ఎం.ఎల్.హెచ్.పి.లు తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరులో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

● పోలే శాంతి ఆధ్వర్యంలో ఉత్సాహంగా కార్యక్రమం



**తిరువూరు,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పోలే శాంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ప్రత్యేకంగా భారీ కేక్‌ను ఏర్పాటు చేశారు. పోలే శాంతి కేక్‌ను కట్ చేసి ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వివిధ రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను వారు ప్రస్తావించారు. తిరువూరు ప్రాంతంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో జన్మదిన వేడుకలు సందడిగా మారాయి. నాయకులు, కార్యకర్తలు నరేంద్ర మోదీకి ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం అనంతరం పార్టీ శ్రేణులు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ వేడుకలను ముగించారు.

# ముగిసిన శాలివాహన వీధి వినాయక నిమర్జనం



**విస్సన్నపేట,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శాలివాహన వీధి నందు నెలకొల్పిన వినాయక విగ్రహ నిమర్జనం కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. బ్యాండ్ మేళం కు అనుగుణంగా చిన్నారులు యువత వృద్ధులు సైతం వివిధ రకాల నృత్యాలతో ఆకట్టుకున్నారు. మార్గమధ్యంలో పద్మశాలి వీధి ఆడపడుచులు లంబోదర స్వామి వారి రథానికి భక్తిశ్రద్ధలతో నీళ్లు ఆరబోసి కొబ్బరి అరటి కాయల సమర్పించి పూజలు నిర్వహించి ప్రసాదాలు అందుకున్నారు.

# చిట్టి గూడూరు లో పోషణ మాసోత్సవం



**పెదన,సెప్టెంబర్ 17 (వార్తాప్రభ) :** తొమ్మిదవ జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా గురువారం నాడు చిట్టి గూడూరు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో తాజా వేడి భోజనం అందిస్తారని అవి ప్రభుత్వం చేత సూచింపబడిన సమతుల్యతతో పోషకాల మెనూ ఏర్పాటు చేశారని చెప్పారు ప్రతి అంగన్వాడీలో సోమవారం నుండి శనివారం వరకు పద్ధతి ప్రకారం పరిశుభ్రత తో. వారికి నియమించిన పరిమాణంలో తయారు చేసిపిల్లలకు అందిస్తామని ఏరియా లోని పిల్లల తల్లులకు అవకాశం వినియోగించుకోవాలని తల్లి తండ్రులకు అవగాహన కలిగించి నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188